www.prajanaava.in
Telugu Daily
ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 08 | వెల రూ.5.00
Published from: Hyderabad, Rangareddy, Karimnagar Circulated to: Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad
హైదరాబాద్ | సంపుటి 01 | సంచిక: 188 | గురువారం | 2 జులై, 2026

ప్రజానావ
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
☎ : 99484 33277 / 9014966169

ముంబైలో కుండపోత

రెండో రోజూ ముంచెత్తిన వర్షం.. జనజీవనం అస్తవ్యస్తం

- ముంబై, థానే, పాల్ఘర్‌లో రహదారులు, లోకల్ రైలు సేవలకు అంతరాయం
- మూడు విమానాల దారి మళ్లింపు
- రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లు జారీ చేసిన ఐఎండీ

ముంబై: మహారాష్ట్ర రాజధాని ముంబైతో పాటు థానే, పాల్ఘర్ జిల్లాల్లో రెండో రోజు కూడా కుండపోత వర్షాలు కురవడంతో జనజీవనం తీవ్రంగా దెబ్బతింది. ముంబై తూర్పు, పశ్చిమ శివారు ప్రాంతాల్లో 90 నుంచి 99 మిల్లీమీటర్ల వరకు వర్షపాతం నమోదవగా, పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారి రాకపోకలు, లోకల్ రైలు సేవలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. భారీ వర్షాల కారణంగా మూడు విమానాలను ఇతర విమానాశ్రయాలకు మళ్లించగా, అనంతరం అవి తిరిగి ముంబైకి చేరుకున్నాయి. భారత వాతావరణ శాఖ మరో 24 గంటల్లో ముంబై, పరిసర ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశముందని హెచ్చరించింది. నగరంలోని అంధేరి, శాంతాక్రూజ్, ఖార్, బాంద్రా, కుర్లా, విక్రోలి, పవాయ్, ఘాట్‌కోపర్, భండూప్, ములుంద్ ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచింది. మధ్యాహ్నం 4.16 మీటర్ల ఎత్తులో ఆటుపోటు రావడంతో వరద పరిస్థితి మరింత తీవ్రమైంది. వర్షాల కారణంగా 45 చోట్ల చెట్లు, కొమ్మలు విరిగిపడగా, ఏడు చోట్ల షార్ట్‌సర్క్యూట్‌లు, మూడు చోట్ల గోడలు లేదా ఇళ్ల భాగాలు కూలిన ఘటనలు నమోదయ్యాయి. అయితే ఈ సంఘటనల్లో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. మరోవైపు రహదారులపై తరువాయి 2లో..

ఇజ్జత్ పోయేదానికి ఢిల్లీకి ఎందుకు?

తెలంగాణను పదేపదే కించపరచొద్దు

- కాళేశ్వరాన్ని ప్రపంచం మెచ్చుకుంటే సీఎం విమర్శిస్తున్నారు
- కాంగ్రెస్ పాలనపై ఎక్కడైనా బహిరంగ చర్చకు సిద్ధం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్

ప్రజానావ, హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తేదీ, సమయం, వేదిక నిర్ణయిస్తే ఎక్కడికైనా వచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. తెలంగాణను పదేపదే అవమానించడం మానుకోవాలని, తమపై విమర్శలు చేయాలే తప్ప రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీయొద్దని హితవు పలికారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రైతు భరోసా నిధుల విడుదల సందర్భంగా ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలకు ఆయన ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన ఐదేళ్ల అవకాశంలో ఇప్పటికే సగం కాలం పూర్తయిందని, అయినా ప్రభుత్వం చెప్పుకోదగ్గ ఒక్క విజయాన్ని కూడా చూపలేకపోతోందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదవీ విరమణ చేసే సమయానికి రాష్ట్ర అప్పు రూ.3.50 లక్షల కోట్ల వరకే ఉందని పేర్కొన్న కేటీఆర్, అప్పులపై సీఎం చేస్తున్న వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధమని ఆరోపించారు. అప్పుల కోసం ఢిల్లీకి వెళ్లడం వల్ల ఇజ్జత్ పోతుందని చెప్పే సీఎం.. స్వయంగా 72సార్లు ఢిల్లీకి తరువాయి 2లో..

ఏడాదిలో రూ.10వేల కోట్ల ఆదాయం

- క్రిప్టోతో డొనాల్డ్ ట్రంప్‌నకు భారీ లాభాలు
- ఆర్థిక వెల్లడి పత్రాల్లో సంచలన వివరాలు
- క్రిప్టో వ్యాపారాల నుంచే 1.2 బిలియన్ డాలర్ల ఆదాయం
- అమెరికా అధ్యక్షుడి వ్యాపారాలపై మళ్లీ ప్రయోజనాల సంఘర్షణ చర్చ

6

భానుడు భగభగ

- ఎండలతో అమెరికా ఉక్కిరిబిక్కిరి
- న్యూయార్క్, బోస్టన్, ఫిలడెల్ఫియాలో తీవ్ర ఉష్ణోగ్రతల హెచ్చరిక
- 100 డిగ్రీల ఫారెన్‌హీట్ దాటే అవకాశం
- అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

2

హార్ముజ్ జలసంధిలో మళ్లీ ఉద్రిక్తత

- ఇరాన్ అనుమతి లేని మార్గంలో వెళ్లి తక్కువ లోతులో చిక్కుకున్న నౌక
- ఆమోదిత మార్గాన్ని పాటించకపోవడంతోనే ప్రమాదం: ఇరాన్

2

ఆదాయ సమీకరణే అజెండా

- బడ్జెట్ లక్ష్యాలకు అనుగుణంగా ఆదాయ సమీకరణపై ప్రత్యేక దృష్టి
- బకాయిల వసూళ్లకు ప్రత్యేక చేజింగ్ సెల్ ఏర్పాటు
- భూసేకరణ, బడ్జెట్ అమలు, ఆదాయ వృద్ధిపై సీఎం రేవంత్ సమీక్ష
- పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం శాఖలకు స్పష్టమైన దిశానిర్దేశం

ప్రజానావ, హైదరాబాద్: రాష్ట్ర ఆదాయ వనరుల పెంపుపై అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర బడ్జెట్‌లో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలంటే ఆదాయ సమీకరణను మరింత సమర్థంగా నిర్వహించాలని, నిధుల సమీకరణ విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా పనిచేయాలని స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ ఎంసీఆర్ హెచ్ఆర్డీ సంస్థలో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ సమీకరణపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం పలు కీలక సూచనలు చేశారు. హెచ్ఎండీఏ, టీజీఐఐసీ, కమర్షియల్ ట్యాక్స్, ఎక్సైజ్ తదితర శాఖలు బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, లీజులు, ఇతర ఆదాయ వనరుల్లో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆదాయ సమీకరణ పురోగతిని నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేక చేజింగ్ సెల్ ఏర్పాటు చేసి క్రమం తప్పకుండా ఫాలోఅప్ చేయాలని అధికారులను ఆదేశించారు. శాఖల పనితీరును మెరుగుపర్చేందుకు సాంకేతికతను విస్తృతంగా వినియోగించాలని, లబ్ధిదారుల వివరాలను డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) వ్యవస్థతో అనుసంధానం చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు అనుగుణంగా వాస్తవిక బడ్జెట్ రూపొందించాలని, ఊహాజనిత అంచనాలకు తావులేకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం స్పష్టం చేశారు. భూసేకరణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, శాఖలకు అవసరమైన అన్ని విధాల సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తరువాయి 2లో..

హైదరాబాద్‌కు స్మార్ట్ ట్రాఫిక్ టెక్నాలజీ

- అనలాగ్–మెఘా భాగస్వామ్యానికి శ్రీకారం
- ఏఐ, ఫిజికల్ ఇంటెలిజెన్స్‌తో పట్టణ సేవల మెరుగుదలపై సీఎం రేవంత్‌తో చర్చ

2

వైఫల్యాలను కప్పిపుచ్చేందుకే రైతు డ్రామా

- కాంగ్రెస్ హామీల అమలుపై బహిరంగ చర్చకు సిద్ధం
- అసెంబ్లీ అయినా.. ఏ వేదికైనా వస్తాం
- సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు సవాల్

ప్రజానావ, హైదరాబాద్: రైతుల సంక్షేమం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నాటకాలకు తెరతీసిందని బీఆర్ఎస్ అగ్రనేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. ఆరు గ్యారెంటీలు, ఎన్నికల హామీల అమలులో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం ప్రజల దృష్టిని మరల్చేందుకు రైతు భరోసా పేరుతో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఆరోపించారు. రైతుల అసలు సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వం కేవలం ప్రచారానికే పరిమితమైందని మండిపడ్డారు. బుధవారం శిల్పకళావేదికలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందిస్తూ హరీశ్‌రావు ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం చెబుతున్న గణాంకాల్లోనే తీవ్ర వైరుధ్యాలు ఉన్నాయని పేర్కొన్నారు. అసెంబ్లీలో భట్టి విక్రమార్క రైతుల తరువాయి 2లో..

భానుడు భగభగ

- ఎండలతో అమెరికా ఉక్కిరిబిక్కిరి
- న్యూయార్క్, బోస్టన్, ఫిలడెల్ఫియాలో తీవ్ర ఉష్ణోగ్రతల హెచ్చరిక
- 100 డిగ్రీల ఫారెన్‌హీట్ దాటే అవకాశం
- అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అధికారుల సూచన

వాషింగ్టన్: అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ (జూలై 4) వేడుకలకు ముందే ఈశాన్య రాష్ట్రాలను తీవ్ర ఎండలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. న్యూయార్క్, బోస్టన్, ఫిలడెల్ఫియాతో పాటు పలు నగరాలకు జాతీయ వాతావరణ సేవ (ఎన్‌డబ్ల్యూఎస్) బహుళ రోజులపాటు తీవ్ర ఉష్ణోగ్రతల హెచ్చరికలు జారీ చేసింది. గురువారం నాటికి కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 100 డిగ్రీల ఫారెన్‌హీట్‌కు పైగా నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. అధిక ఉష్ణోగ్రతలకు తోడు గాలిలో తేమ కూడా ఎక్కువగా ఉండటంతో ప్రజలు అనుభవించే హీట్ ఇండెక్స్ మరింత పెరిగే అవకాశముందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. అమెరికా మధ్య పశ్చిమ ప్రాంతం నుంచి తూర్పు తీర ప్రాంతాల వరకు ఏర్పడిన హీట్ డోమ్ ప్రభావంతో వేడి, ఉక్కపోత అసాధారణ స్థాయికి చేరుకున్నట్లు తెలిపారు. అమెరికా స్వాతంత్ర్యానికి 250 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా భారీ పరేడ్‌లు, బహిరంగ సంగీత కార్యక్రమాలు, నౌకా విన్యాసాలు, బోస్టన్‌లో చారిత్రక స్వాతంత్ర్య ప్రకటన పఠనం వంటి వేడుకలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి. న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీ అవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని, చల్లని ప్రదేశాల్లోనే ఉండాలని సూచించారు. తీవ్ర ఉష్ణోగ్రతలను నిర్లక్ష్యం చేయవద్దని, ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వైద్య నిపుణుల ప్రకారం, అధిక వేడి, తేమ కలిసి హీట్ ఎగ్జాషన్, హీట్ స్ట్రోక్ వంటి ప్రమాదకర పరిస్థితులకు దారితీసే అవకాశం ఉంది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. న్యూయార్క్‌లో నిరాశ్రయులను రక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రత్యేక బృందాలను మోహరించడంతో పాటు నగరవ్యాప్తంగా వందలాది కూలింగ్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చారు. వాతావరణ మార్పుల ప్రభావంతో అమెరికాలో వేసవి కాలం మరింత పొడవుగా, తీవ్రంగా మారుతోందని పర్యావరణ నిపుణులు పేర్కొంటున్నారు.

హైదరాబాద్‌కు స్మార్ట్ ట్రాఫిక్ టెక్నాలజీ

ప్రజానావ, హైదరాబాద్: హైదరాబాద్‌ను అత్యాధునిక సాంకేతికత ఆధారిత స్మార్ట్ నగరంగా తీర్చిదిద్దే దిశగా అనలాగ్, మెఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) సంయుక్తంగా కీలక అడుగులు వేస్తున్నాయి. ఈ మేరకు అనలాగ్ వ్యవస్థాపకుడు, సీఈఓ అలెక్స్ కిప్‌మాన్, ఎంఈఐఎల్ ఎండీ పి.కృష్ణారెడ్డి బుధ వారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డిని ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలోని బోధి పేవిలియన్‌లో కలిసి భవిష్యత్ ప్రాజెక్టులపై చర్చించారు. సమావేశంలో ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రభుత్వ సలహాదారు కె. రామకృ ష్ణారావు, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ, హైదరాబాద్ మెట్రోరైల్ అదనపు ఎండీ బి. అజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనలాగ్–ఎంఈఐఎల్ భాగస్వామ్యం లో చేపట్టనున్న ప్రాజెక్టుల పురోగతితో పాటు, భవిష్యత్ నగరాల అవసరాలకు అనుగుణంగా కృత్రిమ మేధ (ఏఐ), ఫిజికల్ ఇంటెలిజెన్స్ ఆధారిత మౌలిక సదుపాయాల రూపకల్పనపై ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. హైదరాబాద్‌లో అమలు చేయనున్న ట్రాఫిక్ పైలట్ ప్రాజెక్టు, నగర రవాణా నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, స్మార్ట్ సిటీ పరిష్కారాలపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. డేటా ఆధారిత మౌలిక సదుపాయాల ప్రణాళికతో ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా అందించవచ్చని సంస్థల ప్రతినిధులు తెలిపారు.

హర్మూజ్ జలసంధిలో మళ్లీ ఉద్రిక్తత

- ఇరాన్ అనుమతి లేని మార్గంలో వెళ్లి తక్కువ లోతులో చిక్కుకున్న నౌక
- ఆమోదిత మార్గాన్ని పాటించకపోవడంతోనే ప్రమాదం అంటూ ఇరాన్ ప్రకటన
- ఖతార్‌లో అమెరికా–ఇరాన్ చర్చలు కొనసాగుతుండగానే తాజా పరిణామం
- అరేబియా సముద్రంలో అమెరికా నౌకాదళ హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్

దుబాయ్: ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిలో మరో ఉద్రిక్త పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ ఆమోదించని మార్గంలో ప్రయాణించిన విదేశీ కంటైనర్ నౌక అల్ప లోతు ప్రాంతంలో చిక్కుకుని ముందుకు సాగలేక పోయిందని ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ బుధవారం వెల్లడించింది. నౌకకు సంబంధించిన దేశం లేదా ఇతర వివరాలను మాత్రం వెల్లడించలేదు. ఇరాన్ కథనం ప్రకారం.. నౌక అనుమతించిన మార్గాన్ని అనుసరించకపోవడంతోనే ఈ ఘటన జరిగిందని పేర్కొంది. హర్మూజ్ జలసంధిలో ప్రయాణించే నౌకలు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ సూచించిన మార్గాలనే తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించింది. అధికారిక మార్గాలకు భిన్నంగా ప్రయాణిస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని మరోసారి స్పష్టం చేసింది. అమెరికా–ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధం నేపథ్యంలో హర్మూజ్ జలసంధిపై ఇరాన్ నియంత్రణ ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతోంది. ఈ జలసంధి గుండా ప్రపంచ చమురు, సహజవాయువు రవాణాలో గణనీయమైన భాగం సాగుతుండటంతో తాజా పరిణామాలు అంతర్జాతీయంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ఇదే సమయంలో ఖతార్ రాజధాని దోహాలో అమెరికా, ఇరాన్ ప్రతినిధుల మధ్య యుద్ధానంతర శాశ్వత ఒప్పందానికి సంబంధించి మధ్యవర్తుల సమక్షంలో సాంకేతిక స్థాయి చర్చలు కొనసాగుతున్నాయి. హర్మూజ్ జలసంధి రాకపోకలు, లెబనాన్ పరిస్థితులు, ఇరాన్‌కు చెందిన నిల్వ ఆస్తుల విడుదల వంటి అంశాలు చర్చల్లో ప్రధానంగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు అరేబియా సముద్రంలో అమెరికా నౌకాదళానికి చెందిన ఎంహెచ్–60ఎస్ సీహాక్ హెలికాప్టర్ అత్యవసరంగా నీటిలో ల్యాండింగ్ చేసింది. నలుగురు సిబ్బందిలో ముగ్గురిని సురక్షితంగా రక్షించగా, ఒకరి కోసం గాలింపు కొనసాగుతున్నట్లు అమెరికా ఐదో నౌకాదళం తెలిపింది. ఈ ఘటన శత్రు దాడి కారణంగా జరిగిందనే ఆధారాలు లేవని అమెరికా వెల్లడించింది.

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు మరింత ఆలస్యం

- పెద్దగా ప్రభావం ఉండేలా కనిపించని పరిస్థితి
- వరి బదులు ఆరుతడి పంటలపై సీఎం రేవంత్ సూచనలు

ప్రజనావ, హైదరాబాద్: నీటి లభ్యతపై అనిశ్చితి కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటి అవసరం ఉండే పొద్దుతిరుగుడు, పత్తి, మొక్కజొన్న, ఉల్లి వంటి ప్రత్యామ్నాయ పంటలను పరిశీలించాలని ప్రభుత్వం సూచిస్తోంది. తాజాగా సిఎం రేవంత్ రెడ్డి డా ఇదే విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు కురవడం లేదని, అందువల్ల రైతులు ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలని కోరారు. వరికి అనవరమైన నీరు లభించనప్పుడు, ఆరుతడి పంటలవైపు మళ్లాలలని అన్నారు. దీంతో రైతులు డా ఈదిశగా ఆలోచన చేయాల్సి ఉంది. అదేపనిగా వరి పండించడం వల్ల డా రైతులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. ఈ అవకాశాన్ని ఆసరాగా తీసుకుని మార్పుకోసం ప్రయత్నిస్తే మంచిదే. ఎందుకంటే వర్షాలు పడతాయో లేదో తెలియడం లేదు. ఇప్పటి వరకు కురిసిన వర్షాలతో నారు వేసే పరిస్థితి లేదు. పరిమిత నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో సిఎం ఈ సూచనలు చేస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. వర్షాలు ఆలస్యమవడం, సాధారణ స్థాయిలో లేకపోవడం వంటి పరిస్థితులు కొత్తవి కావు. అయితే వాతావరణ మార్పుల ప్రభావం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ముందస్తు ప్రణాళిక, శాస్త్రీయ వ్యవసాయం, సమర్థవంతమైన జల నిర్వహణ మరింత కీలకంగా మారాయి. ప్రభుత్వం, వాతావరణ నిపుణులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతు సంఘాలు, స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేస్తే ప్రస్తుత సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి. రైతులకు సమయానుల సమాచారం, పంటలపై శాస్త్రీయ మార్గదర్శకాలు, నీటి వనరుల సమర్థ వినియోగం వంటి అంశాలు రాబోయే రోజుల్లో కీలకపాత్ర పోషించనున్నాయి. ప్రకృతి సవాళ్లను పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాకపోయినా, వాటి ప్రభావాన్ని తగ్గించే ముందస్తు చర్యలు మాత్రం మన చేతుల్లోనే ఉన్నాయి. అందు ఆందోళన కంటే అప్రమత్తతకు, విమర్శల కంటే కార్యాచరణకు, నిరాశ కంటే ముందుచూపుకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన సమయంగా కనిపిస్తోంది. అయితే రైతుల కోణంలో చూస్తే పరిస్థితి అంత సులభంగా కనిపించడం లేదు. గతంలో కొన్ని ప్రత్యామ్నాయ పంటలకు మార్కెట్ అనిశ్చితి, ధరల హెచ్చుతగ్గులు, కనీస మద్దతు ధర అమలులో ఎదురైన సమస్యలు రైతుల్లో సందేహాలను పెంచుతున్నాయి. వరికి ఉన్న మార్కెట్ భరోసా ఇతర పంటలకు లేదనే భావన రైతుల్లో కనిపిస్తోంది. ప్రకృతి ప్రభావంతో పాటు జల నిర్వహణ సామర్థ్యం, నీటి నిల్వల వినియోగం, సాగునీటి ప్రణాళికలు డా ప్రస్తుత పరిస్థితుల్లో చర్చకు వస్తున్నాయి. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడం, చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణ వంటి అంశాలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని మౌలిక వసతుల సమర్థ వినియోగం, రిజర్వాయర్ల నిర్వహణ, నీటి పంపిణీ వ్యవస్థల మెరుగుదల వంటి అంశాలు డా చర్చల్లో ఉన్నాయి. అయితే ఈ అంశాలపై సాంతిక, ఆర్థిక, పరిపాలనా కోణాలను సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత పరిస్థితి ఒకవైపు వాతావరణ ప్రభావాన్ని గుర్తు చేస్తే, మరోవైపు నీటి వనరుల దీర్ఘకాలిక నిర్వహణ ఎంత కీలకమో డా స్పష్టం చేస్తోంది.

టూవీలర్‌ను ఢీకొన్న కాలేజీ బస్సు

మహిళ అక్కడిక్కడే మృతి

ప్రజానావ, హైదరాబాద్: హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి జాతీయ రహదారిపై బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనంపై వెళుతున్న మహిళను ఓ కాలేజీ బస్సు ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపగా, జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్‌కు కారణమైంది. ఈ ఘటనపై సమాచారం అందగానే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు సు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కట్‌పల్లి హైవేపై వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని కాలేజీ బస్సు ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతతో మహిళ బస్సు కింద పడిపోయి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ప్రమాద సమయంలో రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సవూప ఆస్పత్రికి తరలించారు. మృతురాలి వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు. ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగి రాకపోకలను క్రమబద్ధీకరించే ప్రయత్నాలు చేశారు. కొంతసేపు ఆ మార్గంలో తీవ్ర ట్రాఫిక్ జామ్ నెలకొనడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలను డా పరిశీలిస్తున్నారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికానున్నాయి.

పాక్‌లో చారిత్రక గురుద్వారం కూల్చివేత

- పంజాబ్‌లోని గురుద్వారా సింగ్‌సభను అనుమతుల్లేకుండానే కూల్చివేసిన వ్యాపారి
- సిక్కుల ఆందోళన.. సీఎం మర్యం నవాజ్ ఆదేశాలతో పునర్నిర్మాణానికి నిర్ణయం
- ఘటనపై విచారణకు ఆదేశం

చారిత్రక మత వారసత్వాన్ని కాపాడుతాం

లాహోర్: పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో దశాబ్దాల చరిత్ర కలిగిన గురుద్వారా సింగ్‌సభను స్థానిక వ్యాపారి కూల్చివేయడంతో సిక్కు సమాజం తీవ్ర ఆందోళనకు దిగింది. లాహోర్‌కు సుమారు 70 కిలోమీటర్ల దూరంలోని ఫరూఖాబాద్‌లో ఉన్న ఈ గురుద్వారాన్ని సంబంధిత శాఖ నుంచి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం (ఎన్‌వోసీ) తీసుకోకుండానే కూల్చివేసినట్లు అధికారులు తెలిపారు. సిక్కు సంఘం నిరసన వ్యక్తం చేసిన తర్వాతే ప్రభుత్వం ఈ ఘటనపై స్పందించింది. సిక్కు సమాజం ఆందోళనల నేపథ్యంలో పంజాబ్ ముఖ్యమంత్రి మర్యం నవాజ్ ఘటనపై వెంటనే దృష్టి సారించారు. అనంతరం రాష్ట్ర మైనారిటీల శాఖ మంత్రి రమేశ్ సింగ్ అరోరా గురుద్వారా స్థలాన్ని సందర్శించి, దాని పునర్నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. షేకుపురా జిల్లా అధికారులు, అక్వాఫ్ శాఖ ప్రతినిధులతో కలిసి ఆయన పరిస్థితిని సమీక్షించారు. గురుద్వారం నిర్మాణ స్థలానికి సంబంధించిన యాజమాన్యం, భూమి హోదాపై సమగ్ర విచారణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఆ స్థలం అక్వాఫ్ శాఖ పరిధిలో నమోదు కాలేదని అధికారులు తెలిపారు. వాస్తవాల ఆధారంగా త్వరితగతిన నివేదిక సమర్పించాలని సంబంధిత శాఖలను మంత్రి ఆదేశించారు. అల్పసంఖ్యాకుల మతపరమైన హక్కులు, ప్రార్థనా మందిరాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మర్యం నవాజ్ స్పష్టం చేసినట్లు మంత్రి వెల్లడించారు. పంజాబ్‌లోని చారిత్రక మత వారసత్వాన్ని కాపాడేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. అయితే గురుద్వారం పరిసరాల్లో వ్యాపారం చేస్తున్న స్థానిక వ్యాపారులు పునర్నిర్మాణ నిర్ణయంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. సుమారు 80 ఏళ్లుగా ఆ ప్రదేశం నిరుపయోగంగా ఉండటంతో అక్కడ అనేక కుటుంబాలు నివాసం ఏర్పరుచుకున్నాయని, దుకాణాలు కూడా నిర్మించుకున్నారని తెలిపారు. పునర్నిర్మాణం కారణంగా నిర్వాసితులు కావాల్సి వస్తే వారికి ప్రత్యామ్నాయ నివాసం, ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

నీకు రోజులు దగ్గరపడ్డాయి.. అందుకే ఈ విమర్శలు

నితిన్ నబీపై విమర్శలకు శుక్లా కౌంటర్

న్యూఢిల్లీ: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌ను రేవంత్ ఎగతాళి చేయడంపై ఆ పార్టీ జాతీయ ప్రతినిధి ప్రేమ్ శుక్లా మండిపడ్డారు. 'నీకూ రోజులు దగ్గరపడ్డాయి' అంటూ హెచ్చరించారు. పశ్చిమ బెంగాల్‌తో తెలంగాణను పోల్చడంపై తెలంగాణ సీఎంకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ నేతల అహంకారం, చంచల రాజకీయం త్వరలోనే కుప్పలుతుందని.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్కు పరాజయం తప్పదని వార్నింగ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి అహంకారానికి త్వరలోనే తెరపడనుందన్నారు. 'రేవంత్‌రెడ్డి.. కళ్లు తెరిచి చూడండి.. 22 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బీజేపీ. 2028 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయం. రేవంత్ రెడ్డి పదవి మరికొన్ని నెలలు మాత్రమే.. వూ రోజులు దగ్గరపడ్డాయి' అంటూ బీజేపీ నేత ప్రేమ్ శుక్లా ఘాటు వ్యాఖ్యలు చేశారు.

మణికొండలో ఈగల్ టీమ్ దాడులు

హ్యాష్ ఆయిల్ విక్రయిస్తున్న వక్తి అరెస్ట్

ప్రజానావ, హైదరాబాద్: హైదరాబాద్ ఐటీ కారిడార్ పరిధిలోని మణికొండలో 'ఈగల్ టీవ్' బుధవారం ఆకస్మిక దాడులు నిర్వహించింది. ఈ తనిఖీల్లో భాగంగా ఓ ప్రైవేట్ హోటల్‌లో బస చేసిన వ్యక్తిని హ్యాష్ ఆయిల్ విక్రయిస్తుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తమకు అందిన సమాచారం మేరకు మణికొండ పరిధిలోని సదరు ప్రైవేట్ హోటల్‌పై ఈగల్ టీవ్ సభ్యులు ఒక్కసారిగా మెరుపు దాడులు చేశారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితుడిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. నిందితుడి నుంచి 9 గ్రాముల లిక్విడ్ హ్యాష్ ఆయిల్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ నిందితుడితో పాటు సీజ్ చేసిన హ్యాష్ ఆయిల్‌ను స్థానిక నార్సింగి పోలీసులకు అప్పగించారు. పట్టుబడ్డ వ్యక్తి డ్రగ్స్ విత్రా? లేక ఏజెంటా? అనే కోణంలో నార్సింగి పోలీసులు సు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. హ్యాష్ ఆయిల్ ఎక్కడి నుంచి నగరానికి తీసుకొచ్చారు? దీని వెనుక ఉన్న ప్రధాన సూత్రధారులు ఎవరు ఐటీ కారిడార్‌లోని ఎవరెవరికి దీనిని సరఫరా చేస్తున్నారనే అంశాలపై నిందితుడిని పోలీసులు విచారిస్తున్నారు. నగరంలో డ్రగ్స్ నెట్‌వర్క్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు నిఘా మరింత కఠినతరం చేసినట్లు అధికారులు తెలిపారు.

ఆదాయ సమీకరణే అజెండా

(మొదటిపేజీ తరువాయి)

మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావుతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నేడు కేబినెట్ సమావేశం

రాష్ట్ర మంత్రి మండలి 34వ సమావేశం గురువారం మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించనున్నారు. ఈ సమావేశం సందర్భంగా అన్ని శాఖల ఉన్నతాధికారులు ప్రధాన కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు. ఈ కేబినెట్‌లో పలు కీలక అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉంది. కేంద్రం ఆమోదించిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణ పనుల అమలు తదితర అంశాలపై మంత్రిమండలి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

ముంబైలో కుండపోత

(మొదటిపేజీ తరువాయి)

ట్రాఫిక్ నెమ్మదించగా, లోకల్ రైళ్లు 10 నుంచి 15 నిమిషాల ఆలస్యంగా నడిచాయి. హార్బర్ రైల్వే మార్గంలో తెల్లవారుజామున ఓవర్‌హెడ్ విద్యుత్ తీగ తెగిపోవడంతో కొంతసేపు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అంధేరి సబ్‌వేలోకి వరదనీరు చేరడంతో అధికారులు ట్రాఫిక్‌ను మళ్లించారు.

వరద నీటిలోనే పలు ప్రాంతాలు

థానే, పాల్ఘర్, నవీ ముంబయి ప్రాంతాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. అంబర్‌నాథ్, కల్యాణ్, భివాండి తదితర ప్రాంతాలు వరద నీటితో నిండిపోవడంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. ఉల్హాస్‌నగర్‌లో వరద నీటిలో చిక్కుకున్న 70 ఏళ్ల వృద్ధురాలిని అగ్నిమాపక సిబ్బంది సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. నవీ ముంబయిలోని నెరుల్ ఎల్పీ వంతెన కింద భారీగా నీరు నిలవడంతో ఇద్దరు బాలికలు విద్యుత్ షాక్‌కు గురై ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలంలో విద్యుత్, మున్సిపల్, అగ్నిమాపక శాఖ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. పాల్ఘర్ జిల్లాలో పరిస్థితి దృష్ట్యా గురువారం పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. పాల్ఘర్‌కు గురువారం, రాయగడ్‌కు గురు, శుక్రవారాల్లో రెడ్ అలర్ట్ జారీ చేసిన ఐఎండీ, ముంబయి, థానే జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ కొనసాగించింది. ప్రజలు అత్యవసరం అయితేనే బయటకు రావాలని, అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

వైఫల్యాలను కప్పిపుచ్చేందుకే రైతు డ్రామా

(మొదటిపేజీ తరువాయి)

కోసం రూ.1.56 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెబితే, ముఖ్యమంత్రి మాత్రం రూ.1.75 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెప్పారని గుర్తుచేశారు. ఒకే ప్రభుత్వంలో ఇద్దరు ముఖ్య నేతలు వేర్వేరు లెక్కలు చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని విమర్శించారు. 2027 మార్చి వరకు వ్యవసాయ రంగానికి కేటాయించిన మొత్తం బడ్జెట్ సుమారు రూ.82 వేల కోట్లు మాత్రమేనని, అలాంటప్పుడు లక్షా 56 వేల కోట్లు, లక్షా 75 వేల కోట్లు ఎలా ఖర్చు చేశారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో లేని నిధులు ఖర్చు చేశారా? లేక కల్పిత లెక్కలతో రైతులను మభ్యపెడుతున్నారా అని ప్రశ్నించారు.

హామీలన్నీ అమలు చేయాలి

రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ఎన్నికల హామీని పూర్తిగా విస్మరించిందని హరీశ్‌రావు ఆరోపించారు. ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత స్వల్పకాలిక రుణాలకు మాత్రమే పరిమితం చేయడం రైతులను మోసం చేయడమేనన్నారు. ఈ విషయాన్ని ముందే చెప్పి ఉంటే రైతులు కాంగ్రెస్‌ను నమ్మేవారా అని ప్రశ్నించారు. ప్రచారాలతో నిజాలను దాచలేరని, పదే పదే అబద్ధాలు చెప్పినా అవి నిజాలు కావని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, లేకపోతే అన్నదాతలే తగిన సమయంలో కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రైతులకు ఇచ్చిన హామీల అమలు, ప్రభుత్వ పనితీరుపై బహిరంగ చర్చకు బీఆర్‌ఎస్ పూర్తిగా సిద్ధంగా ఉందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. అసెంబ్లీ అయినా, ప్రజా వేదికైనా, ప్రభుత్వం నిర్ణయించే ఏ వేదికైనా తాము హాజరై ఆధారాలతో నిజాలు వెల్లడిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు.

బాబ్లీ ప్రాజెక్టు 14 గేట్ల ఎత్తివేత

- దిగువకు గోదావరి నీటి విడుదల

ప్రజానావ, నిజామాబాద్: మహారాష్ట్ర రాష్ట్రంలోని ధర్మాబాద్ తాలూకాలో ఉన్న బాబ్లీ ప్రాజెక్టు 14 గేట్లను నిన్న అధికారులు ఎత్తివేసి దిగువ ప్రాంతాలకు గోదావరి నీటిని విడుదల చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ప్రతి ఏడాది జులై 1 నుంచి అక్టోబర్ 28 వరకు నాలుగు నెలలపాటు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయాల్సి ఉండగా, అందులో భాగంగానే ఈ ప్రక్రియ చేపట్టారు. మూడు రాష్ట్రాల అధికారులతో పాటు కేంద్ర జల సంఘం అధికారుల సమక్షంలో బాబ్లీ ప్రాజెక్టు గేట్ల ఎత్తివేత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర జల సంఘం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చరణ్, జూనియర్ ఇంజనీర్లు సాయి ప్రణీత్, శ్యామ్ ప్రకాష్, మహారాష్ట్ర జలవనరుల శాఖ నాందేడ్ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి.ఆర్. బన్సోద్, సబ్ డివిజనల్ ఆఫీసర్ సి.డి. పోట్దార్, డి. గవనే, పోచంపాడు ఇరిగేషన్ అధికారులు కొత్త రవి, ఎన్. శ్యామ్ కుమార్, ఎస్. విన్యాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇజ్జత్ పోయేదానికి ఢిల్లీకి ఎందుకు వెళ్లాలి?

(మొదటిపేజీ తరువాయి)

ఎందుకు వెళ్లారు? అని ప్రశ్నించారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. 2014–15లో రాష్ట్రంలో 26 లక్షల హెక్టార్లలో సాగు జరిగిన ధాన్యం విస్తీర్ణం, బీఆర్‌ఎస్ పాలన ముగిసే నాటికి 59 లక్షల హెక్టార్లకు చేరిందని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టును ప్రపంచ దేశాలు ప్రశంసించాయని, అలాంటి ప్రాజెక్టుపై విమర్శలు చేయడం బాధాకరమన్నారు.

కేంద్రం సహకరించకపోయినా..

బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో కేంద్రం సహకరించకపోయినా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్‌ను చూసి ప్రముఖ నటుడు రజనీకాంత్ ప్రశంసించారని, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి అభినందించారని గుర్తు చేశారు. అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు కూడా హైదరాబాద్ అభివృద్ధిని మెచ్చుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని పదేపదే తక్కువ చేసి మాట్లాడటం సరికాదని కేటీఆర్ అన్నారు. మమ్మల్ని విమర్శించండి.. కేసులు పెట్టండి.. కానీ తెలంగాణను అవమానించవద్దు. ప్రజల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయొద్దు అని కోరారు. పరిపాలనలో వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి గత ప్రభుత్వంపై విమర్శలు చేయడం ఎంతకాలం కొనసాగిస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించిన కేటీఆర్, కాగ్ నివేదికలను నమ్మాలా? లేక ప్రభుత్వం చెబుతున్న లెక్కలను నమ్మాలా? అని నిలదీశారు. కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర సంపదను దోచుకుంటున్నారని ఆరోపిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనపై ఎక్కడైనా బహిరంగ చర్చకు సిద్ధమని మరోసారి స్పష్టం చేసిన కేటీఆర్, అసెంబ్లీ, ప్రెస్‌క్లబ్, జూబ్లీహిల్స్ లేదా కాంగ్రెస్ హామీలు ఇచ్చిన వరంగల్, అశోక్‌నగర్ వంటి ఏ వేదికనైనా నిర్ణయించాలని సవాల్ విసిరారు. ప్రభుత్వం చేసిన తప్పులను గణాంకాలతో సహా ప్రజల ముందుంచుతామని, పాలనా వైఫల్యాలను నిరూపించలేకపోతే రాజకీయాల నుంచే తప్పుకుంటానని ప్రకటించారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ సీనియర్ నేతలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఓఆర్ఆర్‌పై కాల్పుల కలకలం

- **పోలీసులపై మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ భూష్మి శ్రీకాంత్ దాడి**
- **ఆత్మరక్షణ కోసం పోలీసుల కాల్పులు**

ప్రజానావ, హైదరాబాద్: హైదరాబాద్‌లోని ఔటర్ రింగ్ రోడ్డుపై బుధవారం తెల్లవారుజామున కాల్పులు కలకలం సృష్టించాయి. మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ భూష్మి శ్రీకాంత్ హైదరాబాద్‌లో ఉన్నారనే సమాచారంతో అతన్ని పట్టుకునేందుకు నల్లగొండ సీసీఎస్ పోలీసుల బృందం అక్కడకు వెళ్లింది. ఆదిభట్ల పోలీస్ స్టేషన్ సవూపంలోని బొంగులూరు ఓఆర్ఆర్ ఎగ్జిట్ 12 వద్ద శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించగా.. పోలీసులపై తిరగబడి కత్తితో దాడి చేశారు. ఈ క్రమంలో పోలీసులు ఆత్మరక్షణ కోసం అతనిపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో నల్లగొండ సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధనగిరి తలకు గాయమైనట్లు సమాచారం. వివరాల్లోకి వెళ్తే.. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపూర్‌కు చెందిన భూష్మి శ్రీకాంత్ చిన్న చిన్న దొంగతనాలు చేస్తుండేవాడు. 2007లో అతడిని అరెస్టు చేసే క్రమంలో కానిస్టేబుల్ వేణుబాబును చంపి పారిపోయాడు. అప్పటి నుంచి 120కిపైగా పైగా నేరాలు చేశాడు. ఒక్క నల్లగొండ జిల్లాలోనే అతనిపై సుమారు 300 వరకు సులు ఉన్నాయి. దీంతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శ్రీకాంత్ ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో భూష్మి శ్రీకాంత్ హైదరాబాద్‌లో ఉన్నాడనే సమాచారం తెలియడంతో సీసీఎస్ పోలీసుల బృందం వెళ్లింది. బొంగులూరు ఎగ్జిట్ వద్ద శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించింది. ఈ క్రమంలో తప్పించుకునేందుకు శ్రీకాంత్ కత్తితో పోలీసులపై దాడికి దిగాడు. దీంతో ఆత్మరక్షణ కోసం పోలీసులు గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. తర్వాత నిందితుడి కాళ్లపై కాల్చారు. అనంతరం అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ తలకు గాయమైంది. దీంతో హెడ్ కానిస్టేబుల్‌ను ఆస్పత్రికి తరలించారు. నిందితుడి తలకు గాయం కావడంతో హైదరాబాద్ వనస్థలిపురంలోని ఆస్పత్రికి తరలించారు.

ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ వైద్యుల కీలక పాత్ర

- **నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి**
- **డాక్టర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దామోదర**

ప్రజానావ,హైదరాబాద్: డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులందరికీ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శుభాకాంక్షలు తెలిపారు. తమ నైపుణ్యం ద్వారా ప్రతి రోజూ వేల ప్రాణాలను డాక్టర్లు కాపాడుతున్నారని మంత్రి పేర్కొన్నారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని, వారి సేవలు ఆరోగ్య వ్యవస్థకు ఎంతో కీలకమని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో వైద్యులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక వైద్య సౌకర్యాలు, తగిన మానవ వనరులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని తెలిపారు. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో 440 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, 1,616 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టులు, సుమారు 800 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేసినట్లు మంత్రి గుర్తు చేశారు. డాక్టర్లతో పాటు ఇతర పోస్టులను డా పెద్ద సంఖ్యలో భర్తీ చేశామని చెప్పారు. సుమారు 15 వేల పోస్టులు భర్తీ చేశామని తెలిపారు. ఉద్యోగాల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డెంటిస్టుల ఆకాంక్షను నెరవేర్చుతూ 48 డెంటల్ సర్జన్ పోస్టులను భర్తీ చేశామని మంత్రి గుర్తు చేశారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో సుమారు 1,300 మంది డాక్టర్లకు పదోన్నతులు కల్పించినట్లు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. డాక్టర్ల దశాబ్దకాల ఆకాంక్ష అయిన ఉస్మానియా నయా హాస్పిటల్ నిర్మాణాన్ని ప్రారంభించామని, అలాగే గాంధీ, ఉస్మానియా మెడికల్ కాలేజీల్లో నూతన హాస్టళ్ల నిర్మాణం పూర్తికావొచ్చిందని మంత్రి తెలిపారు. వైద్యులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న సెకండరీ హెల్త్ ర్ డైరెక్టరేట్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్లు, ఇతర సిబ్బందికి మెరుగైన వర్క్ ఎన్విరాన్‌మెంట్ కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జూనియర్ డాక్టర్ల స్టైఫండ్, సీనియర్ రెసిడెంట్ల గౌరవ వేతనాలను 15 శాతం మేర పెంచామని మంత్రి గుర్తు చేశారు. అ÷–దదె భవనాలు, పాత భవనాల్లో కొనసాగుతున్న మెడికల్ కాలేజీలు, హాస్పిటళ్లకు అత్యాధునిక సౌకర్యాలతో డిన ఆధునిక భవనాలను అందుబాటులోకి తీసుకొస్తున్నా మని స్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ వైద్యుల సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా వైద్యులు తమ సేవలను కొనసాగించాలని కోరుతూ, డాక్టర్స్ డే సందర్భంగా మరోసారి రాష్ట్రంలోని వైద్యులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

- **నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాల్సిందే**
- **కూనంనేని ఆధ్వర్యంలో లెఫ్ట్ పార్టీల ధర్నా**

ప్రజానావ, కొత్తగూడెం: ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, సిపిఎం, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ మాస్ లైన్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నంనేని మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎవరినైనా ప్రశ్నిస్తానన్నారు. పాలక ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలను కొలగొట్టేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. సర్ పేరుతో ఓట్లను తొలగించి తమకు అనులమన్న ఓటర్లను మాత్రమే చేర్చే పక్రియ చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇల్లు టాయించాలని, జీవో నెంబర్ 76 ను పునరుద్ధరించి ఇంటి పట్టాలు మంజూరు చేయాలన్నారు. పేదల పక్షాన పోరడడానికి తాను ఎప్పుడు సిద్ధమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ మూడు గణెళిష్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, ముత్యాలు, విశ్వనాథం, తుపాకుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

భీవ్‌గల్ విద్యుత్ శాఖ ఏడీగా రాజేందర్‌రెడ్డి

ప్రజానావ, నిజామాబాద్: నిజామాబాద్ జిల్లా భీవ్‌గల్ మండల విద్యుత్ శాఖ నూతన అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ (ఏడీ)గా రాజేందర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇన్‌చార్జి ఏడీ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ పరిపాలన కొనసాగుతుండగా, ప్రభుత్వం ఇటీవల రాజేందర్‌రెడ్డిని శాశ్వత ఏడీగా నియమించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం విద్యుత్ శాఖ టౌన్ ఏఈ సత్యప్రసాద్, శాఖ అధికారులు, సిబ్బంది, లైన్‌మెన్లు రాజేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

వీబీజీ రావ్‌జీని రద్దు చేయాలి

సీపీఎం ఆధ్వర్యంలో ప్రజాసంఘాల ఆందోళన

ప్రజానావ, ఖమ్మం: పేదలకు ఉపాధిని దూరం చేసే వీబీ జీ రావ్ జీ ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కారేపల్లి తాసీల్దార్ కార్యాలయం, ఎర్రబోడు, మాణిక్యారం, విశ్వనాధపల్లి, గాంధీనగర్, గాదెపాడు, చీమలపాడు గ్రామ పంచాయతీ కార్యాలయాల ఎదుట అందోళన చేపట్టారు. అంక్షలు లేకుండా పేదలకు ఉపాధి కల్పించాలని, రైతులకు నష్టదాయకమైన విద్యుత్ సవరణ చట్టం, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొండబోయిన నాగేశ్వరరావు, సీఐటీయూ మండల కన్వీనర్ కె.నరేంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణా ఉపాధి హామీని రద్దు చేసి వీబీ జీ రావ్ జీ పేరుతో పేదలకు ఉపాధి దూరం చేయుటకు పూనుకుందన్నారు. వీబీ జీ రావ్ జీ బిల్లును జులై 1 నుండి అమలు చేయనున్నట్లు ప్రకటించిందని, దీనిలో ంద్రం 60 శాతం రాష్ట్రం 40 శాతం నిధులు భరాయించాలని పేర్కొనడం ఉపాధి కల్పన నుండి ంద్రం దూరం జరగటమేనన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటి రైతు భరోసా ఎగవేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా రైతు డిస్టిబ్యూషన్ కంపెనీని ఏర్పాటు చేసి ఉచిత కరెంట్ కు మంగళం పాడే పరిస్థితిని తీసుకరానుందన్నారు. కేంద్ర, రాష్ట్ర పాలకుల తీరుపై పోరాటాలే శరణ్యమన్నారు. పోరాటాలతోనే పాలకుల దిగివచ్చి పేదలకు అనుల నిర్ణయాలు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నేతలు పలువురు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డికి రైతులు బుద్ధి చెప్పడం ఖాయం

బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

ప్రజానావ, నిజామాబాద్: రైతులను అడుగడుగునా ద్రోహం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లాలోని వేల్పూర్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన వూడియా సమావేశంలో మాట్లాడారు. రైతు ఆశీర్వాద సభ అంటూ నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి సీఆర్‌ను తిట్టడమే లక్ష్యంగా తన ప్రసంగాన్ని కొనసాగించారని ఆరోపించారు. ప్రజాధనంతో సభలు ఏర్పాటు చేసి ఆశీర్వాద సభను శాపనార్థాల సభగా మార్చారని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నాడని రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. మోసంచేసే పార్టీని ఏ విధంగా రైతులు ఆశీర్వాదిస్తారని పేర్కొన్నారు. 2018 లో కొడంగల్ లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న రేవంత్ రెడ్డి మూడు నెలల్లో ఎంపీ ఎలక్షన్లో నిలబడటం సిగ్గుచేటన్నారు. ఓటుకు నోటు సులో దొరికిన దొంగని విమర్శించారు. కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మూడు లక్షల పెళ్లిళ్లు అయ్యాయని గుర్తు చేశారు. లబ్దిదారులకు వడ్డీతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు.

రైతులను బెదిరించి డబ్బులు వసూలు

ఫిర్యాదుతో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అరెస్ట్

ప్రజానావ, ఆదిలాబాద్: జిల్లాలోని తలమడుగు మండలం కజ్జర్ల గ్రామానికి చెందిన రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కృష్ణ నాయక్ పై సు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తలమడుగు ఎస్హెచ్ఓ డి. రాధిక తెలిపారు. ఆమె తెలిపినవివరాల ప్రకారం కజ్జర్ల–దేవాపూర్ గ్రామాల మధ్య రహదారి ఇరువైపులా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవెన్యూ ప్లాంటేషన్‌కు రైతులు తమ పొలాల్లోని పంట అవశేషాలను తగులబెట్టిన సమయంలో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి కొంత నష్టం వాటిల్లిందని వివరించారు. దీనిని ఆసరాగా చేసుకున్న నిందితుడు కృష్ణ నాయక్, రైతులను బెదిరిస్తూ మొక్కలకు జరిగిన నష్టానికి పరిహారంగా రూ.1,50,000 ఇవ్వాలని రైతులను డిమాండ్ చేశాడు. డబ్బులు ఇవ్వకపోతే క్రిమినల్ సులు నమోదు చేస్తానని బెదిరించాడని పేర్కొన్నారు. బెదిరింపులకు భయపడి చింతలపెల్లి జైభరత్ రెడ్డి రూ.25 వేలు, యెల్మ రఘువరన్ రెడ్డి రూ.10వేలు, తాంద్ర మహేష్ రూ.7,500, తాంద్ర నర్సింహులు రూ.7,500 చొప్పున మొత్తం రూ.50వేలు, నిందితుడికి ఇచ్చినట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు సు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి కృష్ణ నాయక్‌ను అరెస్ట్ చేసినట్లు రాధిక తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగి హోదాను దుర్వినియోగం చేసి ప్రజలను బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

బైక్ దొంగల ముఠా అరెస్ట్

ప్రజానావ, హైదరాబాద్: బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు పాత నేరస్థులను అరెస్ట్ చేసిన పోలీసులు.. రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి 5 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు సీఐ నాగేశ్వరరావు తెలిపారు. శివరాంపల్లి పిల్లర్ నంబర్ 295 వద్ద రాయల్ ఎన్‌ఫీల్డ్ దొంగతనంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సీసీటీవీ కెమెరాల ఆధారంగా దొంగలను అత్తాపూర్ పోలీసులు గుర్తించారు. అరెస్ట్ అయిన వారిలో మహమ్మద్ షానవాజ్, మహమ్మద్ మొయిజ్ మోహియుద్దీన్ ఉన్నారు. పరారీలో ఉన్న శాస్త్రీపురానికి చెందిన నూర్, ఫర్హాన్ కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. వీరంతా జల్సాలు, చెడు వ్యసనాల కోసమే బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది. స్వాధీనం చేసుకున్న వాటిలో రాయల్ ఎన్‌ఫీల్డ్, సుజుకి బర్గ్‌మన్, యాక్టివా వాహనాలు ఉన్నాయి. అరెస్ట్ అయిన వారు గతంలోనూ పలు సుల్లో నిందితులుగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

ప్రగతి ప్రణాళిక అమలుపై ఆరా

అధికారులతో సమీక్షించిన సీఎస్ సంజయ్ జాజు

99 రోజుల కార్యక్రమంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

ప్రజానావ,హైదరాబాద్: రాష్ట్రంలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సవూక్షాసమావేశాన్ని నిర్వహించారు. వివిధ జిల్లాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరును పర్యవేక్షించిన నోడల్ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలో గుర్తించిన సమస్యలు, సవాళ్లను సిఎస్ కు వివరించారు. అలాగే జిల్లాలలో అమలు చేసిన వినూత్న విధానాలతో సానుల ఫలితాలు వచ్చాయని, వాటిని ఇతర జిల్లాల్లో డా అమలు చేయవచ్చని సూచించారు. జిల్లా కలెక్టర్లతో చర్చించి సమస్యల పరిష్కారానికి అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోడల్ అధికారులను ఆదేశించారు. ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ 99 రోజుల కార్యక్రమంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర వివరాలను అందించారు. కార్యక్రమంలోని వివిధ అంశాల కింద ఇప్పటివరకు సాధించిన పురోగతిని ఆయన వివరించారు. సవూక్షాసమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, నోడల్ అధికారులు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని విద్యార్థి మృతి

ప్రజానావ, వికారాబాద్: చేవెళ్ల మండల కేంద్రంలోని షాబాద్ చౌరస్తా వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ విద్యార్థి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. కందాడ గ్రామానికి చెందిన షేర్ కృష్ణారెడ్డి రెండో కుమారుడు సాత్విక్‌రెడ్డి.. మొయినాబాద్‌లోని ఓ ప్రవేట్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం కళాశాలకు వెళ్లేందుకు బస్సు కోసం చౌరస్తాలో వేచి ఉన్నాడు. అదే సమయంలో ఆర్టీసీ బస్సు.. దాని ముందు ఉన్న కారును తప్పించే క్రమంలో రోడ్డు పక్కన నిలబడి ఉన్న విద్యార్థిని ఢీకొంది. ఈ ఘటనలో విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటి అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

మున్సిపల్ కమిషనర్‌కు బీజేపీ కౌన్సిలర్ల వినతి

ప్రజానావ, కామారెడ్డి: కామారెడ్డి పట్టణంలో అక్రమంగా నిర్మిస్తున్న, ఇప్పటికే నిర్మించిన భవనాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ కౌన్సిలర్లు పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో భవన నిర్మాణ నిబంధనలను ఉల్లంఘిస్తూ అనేక నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. డివియేషన్‌లు, సెల్లార్ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడంతో పాటు పార్కింగ్ సదుపాయాలు కల్పించకుండా, నాలాలపై కూడా భవనాలు నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. కొంతమంది అధికారులు అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలపై పకడ్బందీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించినా లేదా చర్యలు తీసుకోకపోయినా బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అలాగే అధికారుల లేదా రాజకీయ నాయకుల మాటలు నమ్మి నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టే యజమానులు భవిష్యత్‌లో ఎదురయ్యే పరిణామాలకు తామే బాధ్యత వహించాల్సి ఉంటుందని సూచించారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన.. యాజమాన్యానికి వినతి

ప్రజానావ, రామగుండం : జేపీసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం ఓసిపి–3 సీహెచ్‌పీ, 7 ఎల్ఈపీ గని, ఓసిపి–3 స్టోర్‌ల వద్ద ఏఐటీయూసీ సీహెచ్‌పీ పిట్ కార్యదర్శి సెగ్గం శంకర్ అధ్యక్షతన, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కందుకూరి రాజారత్నం సమక్షంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం తమ డిమాండ్లకు సంబంధించి యాజమాన్యానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు అల్లి రమేష్, సమ్మయ్య, లక్ష్మీ నారాయణ, రాజ్‌కుమార్, యాదగిరి, బుర్ర రమేష్, రాజేంద్ర ప్రసాద్, చక్రపాణి, శారదా, పల్లె సురేష్, రాజశేఖర్ పాల్గొన్నారు. అలాగే ఐఎన్‌టీయూసీ నుంచి తిరుపతి, ప్యారేమియా, తాటి రాయమల్లు, అఫ్జల్ పాషా, సీఐటీయూ నాయకుడు వెంకటయ్యతో పాటు పలువురు కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

భీమేశ్వర స్వామి ఆలయంలో 13 రోజుల హుండీ ఆదాయం

ప్రజానావ, వేములవాడ: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గత 13 రోజుల కాలంలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం వివరాలను ఆలయ అధికారులు వెల్లడించారు. రూ66,50,742/– నగదు రూపం లో ఆదాయంగా వచ్చినట్లు, అదే విధంగా, మిశ్రమ బంగారం 036 గ్రాములు మిశ్రమ వెండి 04 కిలోల 100 గ్రాములు వచ్చినట్లుగా తెలిపారు. ఈ హుండీ లెక్కింపు ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి గారు, కరీంనగర్ ఏసీ ఆఫీస్ పరిశీలకులు రాజమౌళి, డీఈవో భాస్కర శర్మ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బందితో పాటు శివరామకృష్ణ భజన మండలి వారు పాల్గొన్నారు

ఓటర్లకు బీఎల్‌ఓలు తప్పనిసరిగా సహాయం అందించాలి

- **కలెక్టర్ గరిమ అగ్రవాల్**
- **సిరిసిల్ల పట్టణంలోని 33 వార్డులో జిల్లా కలెక్టర్ పరిశీలన**

ప్రజానావ, సిరిసిల్ల : ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఎన్యూమరేషన్ ఫారాల్లో వివరాలు పక్కాగా నింపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ కార్యక్రమాన్ని సిరిసిల్ల పట్టణంలోని 33 వార్డులో బూత్ నంబర్ 163,164, 166 కేంద్రాల పరిధిలో బుధవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించి.. పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ) లు ఓటర్లకు ఇప్పటికే పంపిణీ చేసిన ఫారాలతో పాటు ప్రస్తుత పాస్ పోర్ట్ సైజ్ ఫొటో తీసుకోవాలని సూచించారు. ఫారంలో అన్ని వివరాలు పక్కాగా నింపాలని ఆదేశించారు. అన్ని వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ శ్రీధర్ బాబు, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

విలేకరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాల్లో వేగంగా విస్తరిస్తున్న తెలుగు దినపత్రిక ప్రజానావలో
పని చేయుటకు మా సంస్థ ఆహ్వానం పలుకుతోంది

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలు,
నియోజకవర్గ కేంద్రాలు,
మండల కేంద్రాల్లో పనిచేయుటకు విలేకరులు కావలెను.

మండలాలు, అర్బన్, పట్టణ కేంద్రాల్లో
పనిచేసే వారికి కనీస అర్హత ఇంటర్మీడియట్

స్టాఫ్ రిపోర్టర్, ఆర్‌సీ ఇన్‌చార్జీలకు
కనీస అర్హత డిగ్రీ ఉండాలి

మీ బయోడేటాను ఇప్పుడే ఈ నెంబర్లకు వాట్సాప్ చేయండి

☎ 9948433277, 9014966169

మార్కెట్ యార్డు ఆధునీకరణకు ప్రత్యేక కార్యాచరణ

- **మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న విజ్ఞప్తితో యార్డును సందర్శించిన కలెక్టర్ చిత్రా మిశ్రా**
- **రైతులకు మెరుగైన సేవల కోసం సమగ్ర అభివృద్ధి ప్రణాళిక సిద్ధం**

ప్రజానావ, కరీంనగర్ : కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ యార్డును రాష్ట్రంలోనే ఆదర్శ మార్కెట్‌గా తీర్చిదిద్దేందుకు సమగ్ర కార్యాచరణ చేపడతామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ప్రకటించారు. రైతులు, వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరించి ఆధునిక సౌకర్యాలతో యార్డును అభివృద్ధి చేస్తామని ఆమె స్పష్టం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న విజ్ఞప్తి మేరకు బుధవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డితో కలిసి కలెక్టర్ మార్కెట్ యార్డును సందర్శించి వివిధ విభాగాలను పరిశీలించారు. యార్డులోని అంతర్గత రహదారులు, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, షెడ్ల నిర్మాణం, వేలం నిర్వహణ తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, యార్డు అభివృద్ధికి అవసరమైన పనులు, మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన ప్రతిపాదనలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మార్కెట్ యార్డులో ఆధునిక సౌకర్యాలతో పాటు అన్ని మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రైతులు తమ పంట ఉత్పత్తులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా విక్రయించేలా అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న మాట్లాడుతూ తన విజ్ఞప్తికి వెంటనే స్పందించి మార్కెట్ యార్డును సందర్శించిన జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం, యార్డు ఆధునీకరణకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుండటం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఆర్డీఓ షర్మిల, అర్బన్ తహసీల్దార్ రాజేష్, మార్కెట్ కమిటీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు వేల్పుల వెంకటేష్, దొంతి గోపి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆందోళన

ప్రజానావ, పెద్దపల్లి : సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల స్థలాలు డబుల్ బెడ్రూంలు అదేవిధంగా ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని అర్హులకు పెన్షన్ ఇవ్వాలని తదితర డిమాండ్లపై ధర్నా నిర్వహించి ఎ ఓ బండి ప్రకాష్ కి మెమోరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకరన్న సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం తదితరులు పాల్గొన్నారు

EDITORIAL

ఉపాధి లక్ష్యం మారితేనే గ్రామాలకు మహర్దశ!

> ఈసారి అనేక ప్రాంతాల్లో నైరుతి వర్షించకపోవడంతో వ్యవసాయ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వాతావరణ నిపుణులు, అంతర్జాతీ య పరిశోధనా సంస్థలు, భారత వాతావరణ శాఖ విడుదల చేస్తున్న విశ్లేషణల ప్రకారం, పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్‌నినో ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతున్నది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాగే ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలోనే ఈ పరిస్థితులు కనిపించడం వల్ల వ్యవసాయ రంగం, నీటి వనరుల నిర్వహణ, గ్రామీణ జీవనోపాధుల పై తీవ్ర ప్రభావం ఉండబోతోంది. వర్షాల పురోగతిపై రైతులు, వ్యవసాయ నిపుణులు, నీటివనరుల ప్రణాళికాధికారులు దృష్టి సారిస్తున్నారు.

ఉపాధి హామీ పథకం పేరు మారింది. నింబంధనలు మార్చిన ఒంద్రం ప్రభుత్వం వీబీజీరావ్‌జీ అంటే వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవిక మిషన్ పేరుతో కొత్త పథకాన్ని అమల్లోకి తీసుకుని వచ్చింది. పథకం పేరు మారినా పెద్దగా మారిందేవూ ఉండకపోవచ్చు. ఇందులో గతంలో కేంద్రం 90శాతం నిధులు, రాష్ట్రాలు పదిశాతం నిధులు భరించేవి. కానీ ఇప్పుడు కేంద్రం 60శాతం, రాష్ట్రాలు 40శాతం నిధులు భరించేలా మార్పులు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించి ఉపాధి కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2006లో మహాత్మాగాంధీ జాతీయ గ్రావుణ ఉపాధిహావూ పథకానికి శ్రీకారం చుట్టుంది. లీలకు ఉపాధి కల్పించే పథకంగా పేరు సంతరించుకున్న ఉపాధి హామీ పథకం ఇక వీబీజీరావ్‌జీ పేరుతో జులై1 నుంచి అమలు చేయనున్నారు. ఉపాధి హామీ పథకానికి ఒంద్రం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులను సమర్చేవి. వీబీజీరావ్‌జీకి కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం భరించను న్నాయి. ఈలెక్కన రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం అదనంగా నిధులు భరిం చాల్సి ఉంటుంది. ఉపాధి హామీ పథకం అమలుతో వలసలు తగ్గడంతో పాటు, గ్రామీణప్రాంత ప్రజలకు ఎంతోకొంత ప్రయోజనకరంగా మారింది. వీబీజీరావ్‌జీతో ఉపాధి లీలకు మేలు చేరనుంది. పనిదినాలను 100 నుంచి 125 రోజులకు పెంచారు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే, వేలకోట్లు ఖర్చు చేసినా గ్రామాల్లో పెద్దగా మార్పులు కానరాలేదు. ఈ పథకం పేరు మార్చిన పెద్దలు విధానలను పట్టించుకున్నట్లుగా లేదు. గ్రామాల్లో ఇప్పుడు వ్యవసాయ కూలీల కొరత ఉంది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు వెనక్కి పోయాయి. భూగర్భ జలాలు అడుగంటాయి. చెరువులు కుంటలు మాయం అవుతున్నాయి. పచ్చదనం పగటికలగా మారింది. పర్యావరణ విధ్వంసం యథావిధిగా సాగుతోంది. చెరువుల పునరుద్ధరణ సాగాలి, నాలాల పూడికతీతలు చేయాలి, వాననీటి సంరక్షణ పథకాలు చేపట్టాలి. ఈ క్రమంలో వీటన్నింటిని ఇందులో చేర్చి పక్కాగా కొత్త పథకం ద్వారా దేశ నిర్మాణం చేయగల గాలి. అప్పుడే వెచ్చించిన డబ్బులకు ప్రతిఫలం దక్కుతుంది. కేవలం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ఏదో ఒక పనిచేయించామన్న రీతిలో పథకం సాగరాదు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు వేతనాలు ఆలస్యమయ్యేవి. ఒక్కోసారి నెలలు గడిచినా డబ్బులు జమయ్యేవి కావు. నూతన పథకంలో వేతనాలు ఆలస్యమైతే లీలకు పరిహారం చెల్లించనున్నారు. పనిచేసిన తరువాత 15 రోజుల్లో కూలీల బ్యాంకు ఖాతాల్లో వేతనం జమ చేయనున్నారు. అలస్యమైతే పరిహారం ఇవ్వనున్నారు. గతంలో కాకుండా ప్రతి కుటుంబానికి 125 రోజులు పని దినాలు కల్పించనున్నారు. వీబీజీరావ్‌జీ పథకాన్ని మూడుగా విభజించారు. పనుల్లో పారదర్శకత పెంచడడంతోపాటు అరు నెలలకోసారి సామాజిక తనిఖీలు చేయనున్నారు. వేతనాల చెల్లింపు వివరాలను బహిరంగంగా వెల్లడించ నున్నారు. ఫిర్యాదుల స్వీకరణకు సరికొత్త వ్యవస్థలను వినియోగంలోకి తీసుకురానున్నా రు. కొత్త పథకంపై తెలంగాణ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఇటీవల కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నేతృత్వంలో జరిగిన భేటీలో మంత్రి సీతక్క తమ అభ్యంత రాలను తెలియచేసింది. కేంద్రం కూడా రాష్ట్రాల అభ్యంతరాలతో పాటు, పనుల నిర్వహణపై సూచనలు సలహాలు తీసుకుని ఉంటే బాగుంటుంది. ఎందుకంటే చేపట్టే పనులు గ్రామాల ఆర్థిక పరిస్థితిని మార్చగలిగేలా ఉండాలి. గ్రామాల్లో చెరువుల పూడికతీత, భవనాల నిర్మాణం, కాలువల నిర్మాణం, మొక్కల పెంపకం, కొతుల నిర్మూలన వంటి పనులన్నీ ఇందులోకి తీసుకుని రాగలిగితే మంచిది. ఇకపోతే వ్యవసాయంలో లీల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఈ కొత్త ఉపాధి పథకంలో అయినా ఈ సమస్యకు పరిష్కారం చూపగలగాలి. ఎల్‌నినో ప్రభావంతో ఈ యేడు వర్షాలు అంతంతమాత్రంగానే ఉండనున్నాయి. ఈసారి అనేక ప్రాంతాల్లో నైరుతి వర్షించకపోవడంతో వ్యవసాయ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వాతావరణ నిపుణులు, అంతర్జాతీయ పరిశోధనా సంస్థలు, భారత వాతావరణ శాఖ విడుదల చేస్తున్న విశ్లేషణల ప్రకారం, పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్‌నినో ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతున్నది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాగే ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలోనే ఈ పరిస్థితులు కనిపించడం వల్ల వ్యవసాయ రంగం, నీటి వనరుల నిర్వహణ, గ్రామీణ జీవనోపాధుల పై తీవ్ర ప్రభావం ఉండబోతోంది. దీంతో దేశవ్యాప్తంగా సుమారు 64 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు విశ్లేషణలు సూచిస్తున్నాయి. వర్షాల పురోగతిపై రైతులు, వ్యవసాయ నిపుణులు, నీటివనరుల ప్రణాళికాధికారులు దృష్టి సారిస్తున్నారు. జిల్లాల వారీగా, మండలాల వారీగా పరిస్థితులు భిన్నంగా ఉండే అవకాశం ఉన్నందున స్థానిక గణాంకాలను నిరంతరం సమీక్షించాల్సిన అవసరం ఉంది. వర్షపాతం ఆలస్యమవడం వల్ల సాగు పనుల షెడ్యూల్, విత్తనాల వినియోగం, నీటి అవసరాలు, వ్యవసాయ పెట్టుబడులపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఇలాంటి సందర్భాల్లో ఉపాధి పనులతో సమస్యలను ఎదుర్కొనేందుకు ఎదురీదాలి. గ్రామాల్లో నీటి వనరులను పెంచే పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి. మొక్కలను పెంచాలి. వ్యవసాయం వలం రైతు కుటుంబాని పరిమితం కాకుండా వ్యవసాయ లీలు, యంత్రాల యజమానులు, రవాణా రంగం, గ్రామీణ ఉపాధితో ముడిపడి ఉండటంతో విస్తృత ప్రభావం చూపే అవకాశం ఉంది. దీనికి విరుగుడుగా ప్రధానంగా భూగర్భ జాలాలను పెంచుకోవాలి. వాననీటిని ఒడిసిపట్టాలి. ఈ పనులకు అవసరమయ్యే లీలను ఉపాధి పథకం ద్వారా భర్తీ చేయగలగాలి. అప్పుడే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి మార్గం చూపినవారం అవుతాం.

> కేవలం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ఏదో ఒక పనిచేయించామన్న రీతిలో పథకం సాగరాదు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు వేతనాలు ఆలస్యమయ్యేవి. ఒక్కోసారి నెలలు గడిచినా డబ్బులు జమయ్యేవి కావు. నూతన పథకంలో వేతనాలు ఆలస్యమైతే లీలకు పరిహారం చెల్లించనున్నారు. పనిచేసిన తరువాత 15 రోజుల్లో కూలీల బ్యాంకు ఖాతాల్లో వేతనం జమ చేయనున్నారు. అలస్యమైతే పరిహారం ఇవ్వనున్నారు.

ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో సైబర్ మోసం

- కేరళలో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు
- వాట్సాప్ లింకులు, అప్లికేషన్ల ద్వారా పెట్టుబడులు పెట్టించి భారీగా మోసం

ప్రజానావ, ఖమ్మం: ఆన్‌లైన్ ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ పేరుతో భారీ సైబర్ మోసానికి పాల్పడిన ఇద్దరు నిందితులను ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు కేరళలోని త్రివేంద్రం నగరంలో అరెస్ట్ చేశారు. అధిక లాభాలు వస్తాయని నమ్మించి ఖమ్మం జిల్లాకు చెందిన ఓ వ్యక్తి నుంచి సుమారు రూ.94 లక్షలు మోసం చేసిన ఘటనకు సంబంధించిన వివరాలను ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లాకు చెందిన ఓ ఉద్యోగికి వాట్సాప్ ద్వారా కొందరు సైబర్ నేరస్తులు పరిచయమయ్యారు. ఆన్‌లైన్‌లో ఒక కంపెనీ ద్వారా ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ చేస్తే భారీ లాభాలు వస్తాయని నమ్మించారు. వారి మాటలు నమ్మిన బాధితుడు నిందితులు పంపిన వాట్సాప్ లింకులు, అప్లికేషన్ల ద్వారా విడతల వారీగా సుమారు రూ.94 లక్షలు పెట్టుబడి పెట్టి మోసపోయాడు. ఈ కేసు విచారణలో భాగంగా బాధితుడి నుంచి మోసపూరితంగా సేకరించిన సొమ్ములో రూ.13 లక్షలు బదిలీ అయిన బ్యాంకు ఖాతాలను పోలీసులు గుర్తించారు. కేరళకు చెందిన ఖాతాదారులు ఆశీనా, నిసముద్దీన్‌లను త్రివేంద్రం నగరంలో ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ట్రాన్సిట్ వారెంట్‌పై వారిని ఖమ్మంకు తీసుకువచ్చి సైబర్ క్రైమ్ కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును చాకచక్యంగా విచారించి నిందితులను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన సైబర్ క్రైమ్ డీఏస్పీ ఫణీందర్, ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఎస్సైలు రంజిత్ కుమార్, విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, కానిస్టేబుల్స్ వెంకట కృష్ణారావు, నాగేంద్ర, కృష్ణప్రసాద్, స్వప్నతో పాటు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రత్యేకంగా అభినందించారు.

వంచిస్తే ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదు

- సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు
- నివాస స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని వామపక్షాల కలెక్టరేట్ ధర్నా

అర్హులైన పేదలందరికి
ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి
ధర్నా

ప్రజానావ, ఖమ్మం: పేదలను వంచిస్తే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు హెచ్చరించారు. నివాస స్థలాలు లేక పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పాలకులు పట్టించుకోకుండా పేదల పట్ల కక్ష సాధింపు ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆయన ఆరోపించారు. నివాస స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం వామపక్షాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి హేమంతరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలను విస్మరించిన కారణంగానే ప్రజలు తిరస్కరించారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని అనుసరిస్తోందని ఆరోపించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివాస స్థలాలు లేక పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న పేదలపై కక్ష సాధింపు ధోరణితో బుల్డోజర్ల ద్వారా తొలగింపు చర్యలు చేపడుతున్నారని విమర్శించారు. కనీస మానవతా దృక్పథం లేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందని, కూల్చివేసిన ప్రాంతాల్లోనే పేదలకు నివాస స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో ప్రభుత్వం చెబుతున్న మాటలకు, వాస్తవ పరిస్థితులకు పొంతన లేదని, ఇండ్ల కేటాయింపులో పారదర్శకత లోపించిందని ఆరోపించారు. పేదలకు నివాస స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే వరకు దశలవారీ పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఖమ్మం నగరంలో ఎన్నెస్పీ స్థలాలతో పాటు ప్రభుత్వ భూములను సంపన్నులు ఆక్రమిస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఫిర్యాదులు చేసినా అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదని విమర్శించారు. పేదలు ఆక్రమిస్తే బలవంతంగా, దౌర్జన్యంగా తొలగిస్తున్నారని, పేదలను తొలగించిన వ్యక్తులే ఆ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టి అద్దెలకు ఇస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సంపన్నులకు ప్రత్యేక నిబంధనలు ఉన్నాయా అని నిలదీశారు. ఇప్పటికే ఖమ్మం ఎన్నెస్పీ ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని, తగిన చర్యలు తీసుకోకపోతే పేదలను సమీకరించి ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నగర కార్యదర్శి ఎస్‌కే జానిమియా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా నాయకులు మాదినేని రమేష్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఏపూరి లతాదేవి, సిద్ధినేని కర్ణకుమార్, మహ్మద్ సలాం, బీజీ క్లైమెంట్, సీపీఎం నాయకులు బొంతు రాంబాబు, మాచర్ల భారతి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరావు, తోట రామాంజనేయులు, రావి శివరామ కృష్ణ, సీహెచ్ సీతామహాలక్ష్మి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, ఏనుగు గాంధీ, యానాలి సాంబశివరెడ్డి, యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు శాఖమూరి శ్రీనివాసరావు, తాటి నిర్మల, వరదా నర్సింహారావు, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు ఇటికాల రామకృష్ణ, శ్రవణ్, చింతల రమేష్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు.

ఆయిల్ పామ్ సాగుపై రైతుల్లో అవగాహన పెంచాలి

ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి

ప్రజానావ, మోత్కూరు: రైతులు సంప్రదాయ పంటల సాగుతో పాటు లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని పొడిచేడు గ్రామంలో రైతు వంగాల సత్యనారాయణ వ్యవసాయ క్షేత్రంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌తో కలిసి ఆయిల్ పామ్ మొక్కలను నాటారు. అనంతరం గ్రామ శివాలయంలో అయ్యప్ప స్వాముల కోసం డీసీసీ ఉపాధ్యక్షుడు వంగాల సత్యనారాయణ గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన సన్నిధానాన్ని, ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన పీర్ల కొట్టాన్ని ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుపై రైతుల్లో అవగాహన పెంచేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలో వరి ఉత్పత్తి రికార్డు స్థాయికి చేరుకున్నప్పటికీ మార్కెటింగ్ సమస్యలు, నిల్వల ఇబ్బందులు, కేంద్ర ప్రభుత్వ విధానాల ప్రభావంతో భవిష్యత్తులో వరి సాగు రైతులకు భారంగా మారే అవకాశం ఉందన్నారు. మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ వంటి వాణిజ్య పంటలను ప్రోత్సహించడం అవసరమని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగుపై రైతుల్లో ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహకాలు రైతులకు ఆర్థికంగా అండగా నిలుస్తాయని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా ఆయిల్ పామ్ సాగు చేస్తూ రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ పంటల మార్పిడిలో భాగంగా ఆయిల్ పామ్ రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే పంటగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా ఆయిల్ పామ్ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే వందల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. రైతులకు మొక్కలను ఉచితంగా అందజేస్తున్నామని, డ్రిప్ ఇరిగేషన్‌కు 90 శాతం సబ్సిడీతో పాటు నాలుగేళ్ల పాటు ఎకరాకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. సమీపంలోని వలిగొండ మండలంలో ఆయిల్ పామ్ గెలల సేకరణ కేంద్రం అందుబాటులో ఉండటంతో రైతులు సులభంగా విక్రయించుకోవచ్చని తెలిపారు. మార్కెట్ ధర ప్రకారం చెల్లింపులు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని పేర్కొన్నారు. అంతర పంటల సాగు ద్వారా ప్రారంభ దశలో అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందని, నాలుగో సంవత్సరం నుంచి సుమారు 25 సంవత్సరాల వరకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని వివరించారు. ఆయిల్ పామ్ సాగుకు నీటి వసతి కలిగిన భూములను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యురాలు కాసోజు శంకరమ్మ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి హేమలత, ఎంపీడీవో బాలాజీ, మండల వ్యవసాయ శాఖ అధికారి వద్దెమాన్ కీర్తి, హార్టికల్చర్ అధికారి కవిత, ఆయిల్ ఫీల్డ్ ఆఫీసర్ మమత, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నూనెమొంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్, వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి, స్థానిక సర్పంచ్ జిట్టా సైదులు, డీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మీ నరసింహారెడ్డి, గుండగోని రామచంద్రుగౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు బద్దం నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి

ప్రజానావ, సూర్యాపేట: ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ జెండాలు మారినా అజెండాలు మాత్రం మారడం లేదని, ప్రభుత్వాలు మారుతున్నా ప్రజల జీవితాల్లో మార్పు కనిపించడం లేదని విమర్శించారు. అధికారం సాధించడమే లక్ష్యంగా రాజకీయ పార్టీలు అనేక హామీలు ఇస్తున్నప్పటికీ వాటిని అమలు చేయకుండా గారడీ మాటలతో కాలం గడుపుతున్నాయని ఆరోపించారు. ఇలాంటి ప్రభుత్వాలకు ప్రజలు తగిన సమయంలో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బీసీల అభ్యున్నతి కోసం కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ప్రకటించిన 21 హామీల్లో ఒక్కదానినీ అమలు చేయలేదని పేర్కొన్నారు. అలాగే ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు పథకం మినహా మిగిలిన పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు, ఉస్తేల సృజన, మేకల శ్రీనివాస్, కంబాల శ్రీనివాస్, బద్దం కృష్ణారెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు, బత్తినేని హనుమంతరావు, కొప్పోజు సూర్యనారాయణ, దేవరం మల్లీశ్వరి, రెమిడాల రాజు, అనంతుల మల్లీశ్వరి, కడియాల అప్పయ్య, ఖమ్మంపాటి రాము, గుగులోతు రాజారాం, చామల అశోక్ కుమార్, చిలక రాజు శ్రీను, జడ శ్రీనివాస్, రేగట్టే లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక బస్సు యాత్ర

ప్రజానావ, కల్వకుర్తి: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో నెల రోజులుగా గ్రామ గ్రామాన ప్రజల మధ్య కొనసాగిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక బస్సు యాత్ర బుధవారం విజయవంతంగా ముగిసిందని నాగర్ కర్నూల్ ఎంపీ డా. మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఈ యాత్రకు ఘన ముగింపుగా గురువారం కల్వకుర్తిలో నిర్వహించనున్న మహాసభకు ప్రజలు, రైతులు, మహిళలు, యువతతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎంపీ డా. మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి డాక్టర్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదాతలను అభినందించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో నిరంతరం సేవలందిస్తున్న వైద్యులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సేవలు సమాజానికి అమూల్యమైనవని కొనియాడారు. అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో విడుదల చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ చైర్మన్ సుదర్శన్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, రాష్ట్ర నాయకుడు జాజాల శ్రీనివాస్, కాయితి విజయ్ కుమార్, తిరుపతి రెడ్డి, సంజీవ్ యాదవ్, ఎనుగొండ మధుసూదన్ రెడ్డి, పుస్తకాల రాహుల్, హనుమ నాయక్, మార్కెట్ డైరెక్టర్ రమకాంత్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం, వైద్యురాలు యశోద భాయ్, ఆసుపత్రి సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలి

- రామాయంపేటలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్
- వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్‌తో రెట్టింపు ఆదాయం సాధ్యమని వెల్లడి

ప్రజానావ, మెదక్: రైతులు మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటల సాగుపై దృష్టి సారించాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. దేశంలో ఇతర పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. రామాయంపేటలో నిర్వహించిన ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఉద్యానవన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు మొక్కలపై రాయితీతో పాటు నాలుగేళ్లపాటు తోట నిర్వహణ, అంతర పంటల సాగుకు సంబంధించి సబ్సిడీ మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఒక రైతుకు గరిష్టంగా 12.50 ఎకరాల వరకు డ్రిప్ ఇరిగేషన్ పరికరాలపై రాయితీ సదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన నాలుగేళ్ల తర్వాత ఎకరానికి 10 నుంచి 12 టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఒక టన్ను ఆయిల్ పామ్ గెల ధర రూ.23,852 ఉండగా, ఈ లెక్కన సంవత్సరానికి సుమారు రూ.2,38,520 ఆదాయం లభించే అవకాశం ఉందని, ఖర్చులు పోను రైతులు ఎకరానికి సుమారు రూ.2 లక్షల వరకు నికర ఆదాయం పొందవచ్చని వివరించారు. రైతులు ఉత్పత్తులను ఫ్యాక్టరీలకు తరలించడంలో ఇబ్బందులు ఎదురుకాకుండా ప్రతి కిలోమీటర్ పరిధిలో కలెక్షన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కంపెనీలు గెలలను కొనుగోలు చేసిన తర్వాత నిబంధనల ప్రకారం 14 రోజులలోపు రైతుల బ్యాంకు ఖాతాల్లో చెల్లింపులు జమ చేస్తాయని పేర్కొన్నారు. వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేపడితే రెట్టింపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని, ఒక ఎకరం వరి సాగుకు ఉపయోగించే నీటితో ఐదు ఎకరాల వరకు ఆయిల్ పామ్ సాగు చేయవచ్చని తెలిపారు. అలాగే ఈ పంటకు చట్టపరమైన రక్షణ ఉండటంతో మధ్యవర్తుల జోక్యం లేకుండా సంబంధిత కంపెనీలే నేరుగా కొనుగోలు చేస్తాయని చెప్పారు. దొంగలు, కోతుల బెడద కూడా తక్కువగా ఉండటంతో రైతులు ఆయిల్ పామ్ సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. మెదక్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు కోసం రైతులకు మొక్కలు సరఫరా చేయడానికి ఎం/ఎస్ లివ్ పామ్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిజాంపేట్ మండలం చెల్మెడ గ్రామంలో 40 ఎకరాల విస్తీర్ణంలో నర్సరీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 9×9 మీటర్ల దూరంతో త్రికోణ పద్ధతిలో మొక్కలు నాటితే ఎకరానికి 57 మొక్కలు పెంచవచ్చని చెప్పారు. మొదటి నాలుగేళ్లలో అంతర పంటల ద్వారా కూడా ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఐదేళ్ల తర్వాత చాక్లెట్ తయారీలో ఉపయోగించే కోకో పంట లేదా వక్క వంటి నీడను తట్టుకునే పంటలను సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు. జిల్లాలో 2023–24 నుంచి ఇప్పటి వరకు 1,857 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టగా, 2026–27 సంవత్స రానికి 2,500 ఎకరాల్లో ఆయిల్ పామ్ తోటలు అభివృద్ధి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపా రు. ఇప్పటి వరకు 533 ఎకరాలను రైతులు సిద్ధం చేయగా, అందులో 152 ఎకరాల్లో ఇప్పటికే ఆయిల్ పామ్ తోటలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

ప్రతి మహిళకు 30 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి

కలెక్టర్ అనురాగ్ జయంతి

ప్రజానావ, యాదాద్రి భువనగిరి: జిల్లాలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు సమగ్ర ఆరోగ్య సేవలు అందించే దిశగా దశలవారీగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మూడు నెలల్లో పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 1,94,493 మంది స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి మహిళకు సుమారు 30 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో చికిత్స అందించేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్ర మాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన ల్యాబ్ మౌలిక సదుపాయాలు, సిబ్బంది నియామకం, శిక్షణ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా వైద్య అధికారి మనోహర్, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, డీసీహెచ్ఎస్ అధికారులు, ఆర్ఎంఓలు, వైద్యులు, టీ–హబ్ ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా భద్రాద్రి రామయ్య నిత్య కల్యాణం

ప్రజానావ, భద్రాచలం: దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న సీతారామచంద్రస్వామి దేవాలయంలో బుధవారం స్వామివారి నిత్య కళ్యాణం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున నాలుగు గంటలకే ఆలయ తలుపులు తెరిచిన అర్చక స్వాములు సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన, అర్చన, బాలభోగం నివేదన కార్యక్రమాలు చేపట్టా రు. బుధవారం సేవల్లో భాగంగా ఉత్సవమూర్తులకు స్థాపన తిరుమంజనం నిర్వహించి, ముత్యాలతో పొదిగిన కవచాలను అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కే. దామోదర్ రావు, ఏఈవోలు శ్రవణ్ కుమార్, భవాని రామకృష్ణ, సీసీ అనిల్, ఆలయ సూపరింటెండెంట్ లింగాల సాయిబాబా, వేద పండితులు, అర్చకులు, ఆలయ అధికారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సింగరేణి ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య శిబిరం

- హైదరాబాద్ ఒమేగా హాస్పిటల్ నిపుణులతో వైద్య సేవలు
- ఉద్యోగులు, పెన్షనర్లు ముందస్తు నమోదు చేసుకోవాలని సూచన

ప్రజానావ, రామగుండం : సింగరేణి రామగుండం ఏరియా ఆసుపత్రిలో జూలై 5న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు హైదరాబాద్‌లోని ఒమేగా హాస్పిటల్, కొత్తపేటకు చెందిన సూపర్ స్పెషాలిటీ వైద్యులతో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు అదనపు ముఖ్య వైద్యాధికారి (అడ్మిన్) తెలిపారు. ఈ శిబిరంలో కార్డియాలజీ, న్యూరాలజీ, యూరాలజీ, నెఫ్రాలజీ విభాగాలకు చెందిన నిపుణులు వైద్య సేవలు అందించనున్నారు. సింగరేణి ఎగ్జిక్యూటివ్‌లు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, సీపీఆర్ఎంఎస్–ఎన్ఈ, సీపీఆర్ ఎంఎస్–ఈ కార్డులు కలిగిన పెన్షనర్లు, వారి జీవిత భాగస్వాములు ఈ శిబిరంలో వైద్య సలహాలు పొందేందుకు అర్హులని అధికారులు పేర్కొన్నారు. ఈ శిబిరానికి సంబంధించిన పేర్ల నమోదు ప్రక్రియ జూలై 1 నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. ముందస్తుగా నమోదు చేసుకున్న లబ్ధిదారులకు మాత్రమే వైద్య సంప్రదింపులు అందించబడతాయని స్పష్టం చేశారు. అర్హులైన ఉద్యోగులు, పెన్షనర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి ఏరియా ఆసుపత్రి అధికారులు కోరారు.

సింగరేణి కేంద్ర కార్మిక సంఘాల మహా ధర్నా

- నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు, జేబీసీసీఐ–12 వేతన ఒప్పంద చర్చలు వెంటనే ప్రారంభించాలని డిమాండ్
- కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటం కొనసాగుతుందని డా. బీ. జనక్ ప్రసాద్ స్పష్టం

చలో కొత్తగూడెం
డిమాండ్ డే ను జయప్రదం చేయండి.
12 వ వేతన కమిటీని ఏర్పాటు చేయాలి.
వేతన కమిటీ ఏర్పాటుకు ఆటంకంగా ఉన్న లేబర్ కోడులను రద్దు చేయాలి.
AITUC

ప్రజానావ, రామగుండం : కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని, అలాగే జేబీసీసీఐ–12 వేతన ఒప్పంద చర్చలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ బుధవారం కొత్తగూడెంలోని సింగరేణి కార్పొరేట్ కార్యాలయం ఎదుట జాతీయ కార్మిక సంఘాల సంయుక్త వేదిక ఆధ్వర్యంలో ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్, సీఐటీయూ సంఘాలు భారీ మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ నిరసన కార్యక్రమంలో నాలుగు కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేశారు. అనంతరం సంఘాల ప్రతినిధులు తమ ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సింగరేణి జీఎం (వెల్ఫేర్) కిరణ్ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని, వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే సింగరేణి కార్మికుల ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న జేబీసీసీఐ–12 వేతన ఒప్పంద చర్చలను మరింత ఆలస్యం చేయకుండా తక్షణమే ప్రారంభించి, న్యాయమైన వేతన సవరణను అమలు చేయాలని యాజమాన్యాన్ని కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు తమ పోరాటం కొనసాగు తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ నాయకత్వంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు, ఒకటి, రెండు ఏరియాల వైస్ ప్రెసిడెంట్లు, సెంట్రల్ నాయకులు, ఏరియా నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Singareni news

వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలి

బొగ్గు గనులు సింగరేణికే కేటాయించాలి

ప్రజానావ, జయశంకర్ భూపాలపల్లి: సింగరేణి ఏరియా ఆస్పత్రిలో ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ, హెచ్ఎంఎస్, సీఐటీయూ జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏరియా ఆస్పత్రి సీఎంవో డాక్టర్ పద్మజకు సోమవారం మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘం నాయకుడు తాళ్ల పోశం మాట్లాడుతూ 12వ నేషనల్ కోల్ వేజ్ అగ్రిమెంట్‌ను వెంటనే అమలు చేయాలని, వేజ్ బోర్డు ఏర్పాటుకు తక్షణమే కమిటీ ఏర్పాటు చేసి చర్చలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, కాంట్రాక్ట్ కార్మికుల ఇన్‌చార్జి ఎన్. చంద్రమౌళి, ఏరియా ఆస్పత్రి అసిస్టెంట్ పిట్ సెక్రటరీ సీనియర్ సిస్టర్ శివపార్వతి, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ ఎన్. సతీష్, టెంపుల్ కమిటీ చైర్మన్ ధనుంజయ్, నూనె రమేష్, వెంకటస్వామి, ఐఎన్టీయూసీ నాయకులు ఏరియా ఆస్పత్రి పిట్ సెక్రటరీ మహేబూబా, హెచ్ఎంఎస్ నాయకులు ఆస్పత్రి పిట్ సెక్రటరీ సాగర్, ఆస్పత్రి సిబ్బంది సౌజన్య, నాగేంద్ర, శ్రీకాంత్, రాజేందర్, అనుమంతు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన కార్మికులందరికీ చేనేత జౌళి శాఖ గుర్తింపు కార్డులు ఇవ్వాలి

- సిరిసిల్ల చేనేత జౌళి శాఖ కార్యాలయం ఎదుట నేతన్నల ధర్నా
- సీఐటీయూ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ డిమాండ్

ప్రజానావ, సిరిసిల్ల : పవర్లూమ్ వస్త్ర పరిశ్రమ, అనుబంధ పరిశ్రమలలో పనిచేస్తున్న చాలామంది కార్మికులకు చేనేత జౌళి శాఖ గుర్తింపు కార్డులు లేక ప్రభుత్వం చేనేత కార్మికులకు అందిస్తున్న చేనేత పెన్షన్ కు అర్హులైనప్పటికీ అనర్హులుగా మిగిలి పోతున్నారని సిఐటియు అనుబంధ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడూరు రమణ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు చేనేత జౌళి శాఖ కార్డులు లేని అర్హులైన కార్మికులందరికీ వెంటనే గుర్తింపు కార్డులు అందించాలని బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో సిరిసిల్ల చేనేత జౌళి శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీ కి వినతిపత్రంతో పాటుగా కార్మికుల వ్యక్తిగత దరఖాస్తు ఫారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ గారు మాట్లాడుతూ చేనేత జౌళి శాఖ కార్డులు లేని అర్హులైన కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని గతంలో అనేకసార్లు సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు మొర పెట్టుకున్నప్పటికీ గుర్తింపు కార్డులు ఇవ్వడంలేదని మండిపడ్డారు. సంబంధిత చేనేత జౌళి శాఖ అధికారులు అర్హులైన కార్మికులందరికీ 15 రోజుల వరకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సిరిమల్ల సత్యం, బెజుగం సురేష్, బాస శ్రీధర్, స్వర్గం చంద్రశేఖర్, సందుపట్ల పోచమల్లు, అక్రమ్, శ్రీనివాస్, ప్రకాష్, రాకేష్ కార్మికులు పాల్గొన్నారు.

బాలాజీ స్వీట్ హౌస్‌లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీ

- నిర్వాహకుడిపై కేసు నమోదు
- ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష
- లక్ష రూపాయల జరిమానా విధించిన మున్సిపల్
- తనిఖీల సమయంలో అధికారులపై ప్రజల ఆగ్రహం

ప్రజానావ, సిరిసిల్ల : సిరిసిల్ల పట్టణంలోని బాలాజీ స్వీట్ హౌస్‌లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అనూష, సిరిసిల్ల మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో బుధవారం తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో తెరిచి ఉంచిన కళాకందు, రసమలై వంటి పాల ఆధారిత స్వీట్లు కారా బూంది వంటి పదార్థాలు కాలుష్యానికి గుర య్యే ప్రమాదం ఉన్నందున వాటిని నాశనం చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘన కింద బాలాజీ స్వీట్ హౌస్ నిర్వాహకుడిపైన కేసు నమోదు చేసినట్లు ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రకటించారు. అలాగే బాలాజీ స్వీట్ హౌస్ యజమానికి మున్సిపల్ అధికారులు లక్ష రూపాయల జరిమానాను విధించారు.

తనిఖీల్లో వెలుగు చూసిన నిజాలు

బాలాజీ స్వీట్ హౌస్ సీజ్ వెనుక అసలు నిజాలు.. కేవలం బల్లి మాత్రమే కాదు, బయటపడ్డ ఘోరమైన ఆధారాలు వెలుగు చూశాయి. బాలాజీ స్వీట్ హౌస్‌లో తినుబండారాల్లో బల్లి పడిందనే వార్త సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపల్ టాస్క్‌ఫోర్స్ బృందం సదరు స్వీట్ హౌస్ మరియు దాని వెనుక ఉన్న కిచెన్ (తయారీ కేంద్రం) పై మెరుపు దాడి చేశారు. ఈ తనిఖీల్లో అధికారులకు షాకింగ్ ఆధారాలు దొరికాయి. లైవ్ ఎవిడెన్స్ (కిచెన్ అధ్వాన్నం) : స్వీట్లు, హాట్ పదార్థాలు తయారు చేసే వంటగది అత్యంత అపరిశుభ్రంగా ఉంది. ఈగలు, బొద్దింకలు విచ్చలవిడిగా తిరుగుతుండటం, వంటకు వాడే పాత్రలు సరిగ్గా కడగకుండా మురికిగా ఉంచడాన్ని అధికారులు లైవ్‌గా చూసి రికార్డ్ చేసుకున్నారు. నకిలీ అండ్ నిషేధిత రంగులు, స్వీట్లు ఆకర్షణీయంగా కనిపించడానికి ప్రభుత్వం నిషేధిం చిన ప్రమాదకరమైన కెమికల్ కలర్స్, సింథటిక్ ఫ్లేవర్లను వాడుతున్నట్లు అధికారులు గుర్తించి, ఆ రంగుల డబ్బాలను స్పాట్‌లోనే సీజ్ చేశారు. కుళ్ళిపోయిన మెటీరియల్, పాత నూనె, స్వీట్ల తయారీకి వాడుతున్న కోవా, పాలు, నెయ్యి క్వాలిటీ లేకపోగా.. కొన్ని పదార్థాలు అప్పటికే బూజు పట్టి పాడైపోయి ఉన్నాయి. అంతే కాకుండా, ఒకసారి వాడిన నూనెను పదే పదే మరిగించి (రాన్సిడ్ ఆయిల్) వాడుతున్నట్లు ల్యాబ్ టెస్టుల కోసం శాంపిల్స్ సేకరించారు. ట్రేడ్ లైసెన్స్ అండ్ హెల్త్ సర్టిఫికెట్లు లేకపోవడం, వంట చేసే మాస్టర్లకు గానీ, సప్లయర్లకు గానీ ఎలాంటి మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు లేవు. కనీస మున్సిపల్ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా ఫుడ్ బిజినెస్ నడుపుతున్నట్లు తేలింది.

తీసుకున్న యాక్షన్

తింటున్న పదార్థాల్లో బల్లి పడటం ఒక ఎత్తయితే.. కిచెన్‌లో దొరికిన ఈ అధ్వాన్నమైన ప్రూఫ్స్ చూశాక అధికారులకు వేరే ఆప్షన్ లేకుండా పోయింది. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నందుకు గానూ పబ్లిక్ హెల్త్ యాక్ట్ కింద షాపును మరియు కిచెన్‌ను స్పాట్ లోనే సీజ్ చేసి తాళాలు వేశారు. శాంపిల్స్ ల్యాబ్ రిపోర్ట్ వచ్చాక నిర్వాహకులపై భారీ జరిమానాతో పాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేసే అవకాశం ఉందని అధికారులు స్పష్టం చేశారు.

అధికారులపై ప్రజల ఆగ్రహం, వాగ్వాదం

సిరిసిల్లలోని బాలాజీ స్వీట్ హౌస్ లో తనిఖీలు చేస్తున్న సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో విచ్చలవిడిగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఎలాంటి నిబంధనలు నాణ్యత ప్రమాణాలు లేకుండా వ్యాపారాలు సాగిస్తున్నప్పటికీ అధికారులు చోద్యం చేస్తున్నారని తెలిపారు పట్టణంలో ఎన్ని ఫాస్ట్ ఫుడ్స్ సెంటర్లు ఉన్నాయో అధికారులకు అవగాహన లేకుండా ఉన్నదన్నారు. వీటిపై నియంత్రణ లేదన్నారు. ఇంతవరకు ఎన్ని తనిఖీలు చేశారు ఎందరిపై చర్యలు తీసుకున్నారని ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

పిల్లలను పాఠశాలకు పంపే బాధ్యత తల్లిదండ్రులదే

- పట్టణ సీఐ శ్రీనివాస్, ఎంఈఓ దూసరగుపతి
- ఇరెగ్యులర్ విద్యార్థుల తల్లిదండ్రులకు తుర్క కాశిపల్లిలో అవగాహన సదస్సు
- తక్షణమే స్పందించిన పేరెంట్స్, అప్పటికప్పుడే 25 మంది చేరిక

ప్రజానావ, సిరిసిల్ల : 14 సంవత్సరాల లోపు పిల్లలందరూ ఖచ్చితంగా పాఠశాలకు వెళ్లాలని, వారిని పాఠశాలలకు పంపించే బాధ్యత తల్లిదండ్రులదేనని సిరిసిల్ల పట్టణ సీఐ శ్రీనివాస్, మండల విద్యాధికారి దూస రఘుపతి లు వెల్లడించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని తుర్క కాశిపల్లి గ్రామంలో చాలామంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లకుండా ఇరెగ్యులర్ గా ఉంటూ, బడి బయట ఉంటున్న నేపథ్యంలో స్థానిక 9వ వార్డు కౌన్సిలర్ దొంతినేని కళ్యాణి అశోక్ రావు ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి దూస రఘుపతి , ప్రత్యేక అతిథి పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, పెద్దూరు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చక్రవర్తుల రమాదేవి, బాబాజీ నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ హాజరైనారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్, మండల విద్యాధికారి దూస రఘుపతి లు మాట్లాడుతూ ఏ ఒక్క విద్యార్థి కూడా ఇరెగ్యులర్ కాకుండా అందుబాటులో ఉన్న బాబాజీ నగర్, పెద్దూరు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లాలని , పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో పనిలో పెట్టకూడదని సూచించారు. పెద్దూరు, బాబాజీ నగర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం కల్పించే అన్ని సౌకర్యాలను వాడుకుని వారు బాగా చదువుకోవాలని, విద్యతోనే ఉన్నత స్థానంలో ఉండగలరని తల్లిదండ్రులకు సూచించారు. అతిథుల సూచనలతో తల్లిదండ్రుల్లో చైతన్యం కలిగి, విద్య యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని, వెంటనే అప్పటికప్పుడు 25 మంది విద్యార్థులను పెద్దూరు పాఠశాలలో చేర్పించారు. పిల్లలందరినీ క్రమం తప్పకుండా రోజూ పాఠశాలకు పంపిస్తామని హామీ ఇచ్చారు. తల్లిదండ్రులలో చైతన్యం కలిగించడానికి గ్రామ పెద్దలు షేక్ అలీ, షేక్ యాకుబ్, సయ్యద్ అలీ, సయ్యద్ సలీం, షేక్ అలీ రాజా, షేక్ లాలోలి, షేక్ మోగుని, షేక్ అలి యాకుబ్ తమ వంతు పాత్ర పోషించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రత్యేక చొరవ చూపిన కౌన్సిలర్ దొంతినేని కళ్యాణి అశోక్ రావుని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ లింగంపల్లి భాగ్యలక్ష్మి సత్యనారాయణ, రెండు పాఠశాలల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

భర్తను హత్య చేసిన భార్య

ప్రజానావ, పెద్దపల్లి : అతిగా మద్యం సేవించి తరచూ గొడవలకు దిగుతున్నాడనే ఆగ్రహంతో భార్య భర్తను హత్య చేసిన ఘటన బుధవారం పెద్దప ల్లి జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి పట్టణంలోని హనుమాన్ నగర్ రైల్వే స్టేషన్ ప్రాంతానికి చెందిన గద్దల శ్రీనివాస్ తన కుటుంబంతో నివసిస్తున్నాడు. అతని భార్య గద్దల పుష్పలత ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేస్తోంది. మంగళవారం రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చిన పుష్పలత భర్త శ్రీనివాస్ మరోసారి భార్యతో గొడవకు దిగాడు. ఈ క్రమంలో ఆగ్రహానికి గురైన పుష్పలత కర్ర, తాపీతో శ్రీనివాస్ పై దాడి చేయడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సమాచారం అందుకున్న పెద్దపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమా ర్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

భక్తులపై తేనెటీగల దాడి.. పలువురికి గాయాలు

ప్రజానావ, పెద్దపల్లి : జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ఆవరణలో బుధవారం భక్తులపై తేనెటీగలు దాడి చేశాయి. బుధవారం మల్లన్న జాతర కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. కాగా ఇక్కడ స్వామివారికి నైవేద్యం పెట్టడానికి కట్టెల పొయ్యిలతో బోనం వంటలు చేశారు. కట్టెల కట్టెల పొయ్యిలతో వెలువడిన పొగతో చెట్లపై ఉన్న తేనెటీగలు లేచి భక్తులపై దాడికి దిగాయి. దీంతో భక్తులు పరుగులు పెట్టాల్సి వచ్చింది. పిల్లలు, మహిళలు రక్షణ కవచంగా దుస్తులను ఒంటిపై కప్పుకొని ఆలయానికి దూరంగా పరిగెత్తారు. కొంతమంది భక్తులకు తేనెటీగలతో గాయాలు అవడంతో 108 వాహనంలో దావకానకు తరలించారు. ఇక్కడ కొంతకాలంగా చెట్లపై తేనెటీగలు ఉన్నాయని తెలుపుతున్న ఎవరూ పట్టించుకోకపోవడం వలన ఈ ప్రమాదం జరిగినట్లు భక్తులు పేర్కొంటున్నారు.

పేదలకు పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే వరకు పోరాటం

- వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో వరంగల్ కలెక్టరేట్ ముట్టడి
- ప్రభుత్వ భూములను రక్షించి గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి

అర్హులైన పేదలందరికి ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టిం
పేద ప్రజల ఇండ్ల కూల్చివేతను నిరసిస్తూ కలెక్టర్ కార్యాలయం ముం
నిరసన ధర్నా
వరంగల్ జిల్లా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో

ప్రజానావ, వరంగల్: అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు మంజూరు చేసి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే వరకు తమ పోరాటం ఆగదని సీపీఐ, ఎంసీపీఐ (యూ), సీపీఎం నాయకులు హెచ్చరించారు. బుధవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములను రక్షించి గుడిసె వాసులకు పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఏకశిలా పార్కు నుంచి వరంగల్ కలెక్టరేట్ వరకు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎండి బాష్మియా, ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, సీపీఎం జిల్లా నాయకుడు సింగారపు బాబు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నా, అక్రమ క్రయవిక్రయాలు జరుగుతున్నా ప్రభుత్వం, అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అయితే పేదలు నివాసం కోసం 40, 50, 60 గజాల స్థలాల్లో గుడిసెలు వేసుకుంటే మాత్రం కేసులు నమోదు చేసి, నిర్బంధ చర్యలు చేపట్టి గుడిసెలను తొలగిస్తూ వారిని నిరాశ్రయులను చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం స్వరాష్ట్రం ఏర్పడితే పేదలందరికీ కూడు, గూడు, నీడ కల్పిస్తామని హామీలు ఇచ్చినా అమలు చేయలేదని తెలిపారు. గత ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రస్తుత ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొస్తే, ఈ ప్రభుత్వం కూడా అదే విధంగా పేదలపై జులుం ప్రదర్శిస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా పేదలు ఏర్పాటు చేసుకున్న గుడిసెలకు రక్షణ కల్పించి, వారికి పట్టాలు మంజూరు చేసి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికీ పడుతుందని హెచ్చరించారు. అనంతరం జిల్లా డీఆర్వో విజయలక్ష్మి ద్వారా కలెక్టర్‌కు మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం, ఎంసీపీఐ(యూ), న్యూడెమోక్రసీ, లిబరేషన్ పార్టీల రాష్ట్ర, జిల్లా నాయకులు చింతమల్ల రంగయ్య, మాలోత్ సాగర్, గంగుల దయాకర్, అక్కనపెల్లి యాదగిరి, రాచర్ల బాలరాజు, నర్ర ప్రతాప్, కన్నం వెంకన్న, ముక్కెర రామస్వామి, దండు లక్ష్మణ్, కనకం సంధ్య, సాంబమూర్తి, నలిగంటి రత్నమాల, ఆరూరి కుమార్, గణిపాక ఓదేలు, నరసయ్య తదితరులతో పాటు వందలాది మంది పేదలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

భోరాజ్ మండలం పెండల్‌వాడ గ్రామంలో క్షేత్రస్థాయి ఆకస్మిక తనిఖీ

ప్రజానావ, ఆదిలాబాద్ : ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను పకడ్బందీగా, పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. బుధవారం భోరాజ్ మండలం పెండల్‌వాడ గ్రామంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ) ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న ఓటర్ల నమోదు, సవరణల ప్రక్రియపై బూత్ స్థాయి అధికారులను (బీఎల్‌వోలు) అడిగి వివరాలు తెలుసుకొని, సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియ ప్రధాన లక్ష్యమని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి 18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న యువతీ యువకులను గుర్తించి ఓటర్లుగా నమోదు చేయాలని, అలాగే ఓటర్ల జాబితాలో అవసరమైన మార్పులు, చేర్పులు, తప్పుల సవరణలను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని హెచ్చరించారు. అలాగే క్షేత్రస్థాయిలో సిబ్బందికి ఎదురవుతున్న సమస్యలు, ఓటర్ల నమోదు పురోగతిపై ఆరా తీశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, తహసీల్దార్ బాబుసింగ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలంద ప్రియా, గ్రామ సర్పంచ్ లాస్మన్న, వివిధ బూత్‌ల సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలు, గ్రామ రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హరీష్‌రావుకు పెద్దపల్లిలో ఘన స్వాగతం

- భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు
- నాయకులు, కార్యకర్తలతో ముచ్చటించిన మాజీ మంత్రి

ప్రజానావ. పెద్దపల్లి : మంచిర్యాల జిల్లా పర్యటనకు వెళ్తున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకు పెద్దపల్లి బస్టాండ్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావుకు పూల మాలలు, శాలువాలు, బొకేలు అందజేసి ఘనంగా సన్మానించారు. దాసరి మనోహర్ రెడ్డి ఆయనకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ కార్యక్ర మానికి హాజరైన నాయకులు, కార్యకర్తలను పరిచయం చేశారు. సుమారు గంటపాటు పెద్దపల్లి బస్టాండ్ చౌరస్తా వద్ద ఉన్న హరీష్ రావు అక్కడికి వచ్చిన నాయకులు, కార్యకర్తల నుంచి శుభాకాంక్షలు స్వీకరించారు. వారితో ఆప్యాయంగా ముచ్చటిస్తూ, ఫోటోలు దిగుతూ ప్రతి కార్యకర్తను పలకరించారు. దీంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి నియోజక వర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, యువజన, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నకిలీ కాల్‌సెంటర్ గుట్టురట్టు

- ప్రైవేట్ ఎయిర్‌లైన్స్‌లో ఉద్యోగాల పేరుతో మోసం
- దెహ్రాడూన్‌లో కాల్‌సెంటర్‌పై దాడి.. 11 మంది అరెస్ట్
- ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు స్వాధీనం

ముంబై: ప్రైవేట్ ఎయిర్‌లైన్స్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగులను మోసం చేస్తున్న నకిలీ కాల్‌సెంటర్‌ను ముంబయి పోలీసులు ఉత్తరాఖండ్‌లోని దెహ్రాడూన్‌లో గుర్తించి 11 మందిని అరెస్ట్ చేశారు. ముంబయికి చెందిన ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా చేపట్టిన దర్యాప్తులో ఈ మోసగాళ్ల ముఠా గుట్టురట్టైంది. మంఖుర్ద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఫిర్యాదు ప్రకారం, ఈ ఏడాది జనవరి–ఫిబ్రవరి నెలల్లో ప్రైవేట్ ఎయిర్‌లైన్స్‌లో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించిన నిందితులు నియామక ప్రక్రియ పేరుతో మహిళ నుంచి సుమారు రూ.2.5 లక్షలను వివిధ బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయించుకున్నారు. అయితే ఉద్యోగం రాకపోవడంతో పాటు నిందితులు స్పందించడం మానేయడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసి సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టిన ముంబయి పోలీసుల బృందం దెహ్రాడూన్‌లోని ఓ ప్రదేశంపై దాడి చేసి నకిలీ కాల్‌సెంటర్‌ను ఛేదించింది. అక్కడి నుంచి 11 మందిని అదుపులోకి తీసుకోవడంతో పాటు తొమ్మిది ల్యాప్‌టాప్‌లు, 13 మొబైల్ ఫోన్లు, ఇతర కీలక ఆధారాలను స్వాధీనం చేసుకుంది. ఉద్యోగాల పేరుతో దేశంలోని వివిధ ప్రాంతాల అభ్యర్థులను లక్ష్యంగా చేసుకుని ఈ కాల్‌సెంటర్ ద్వారా మోసాలకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. ఈ ముఠాకు సంబంధించిన మరిన్ని వివరాలు, ఇతర బాధితుల వివరాలను వెలికితీసేందుకు దర్యాప్తు కొనసాగుతోంది.

అయోధ్యలో మార్షల్ లా విధించాలి

- రామాలయ విరాళాల కేసును సైన్యంతో విచారణ జరిపించాలి
- మాజీ మంత్రి పీసీ శర్మ, రాష్ట్ర కార్యదర్శి విక్రమ్ మస్తాల్
- ట్రస్ట్ కమిటీని రద్దుచేసి, అసలు నిందితులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

భోపాల్/బరేలీ: అయోధ్య రామాలయ విరాళాల దుర్వినియోగం ఆరోపణలపై జరుగుతున్న దర్యాప్తును సైన్యానికి అప్పగించాలని, ఇందుకోసం మొత్తం ప్రాంతంలో మార్షల్ లా విధించాలని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ బుధవారం డిమాండ్ చేసింది. ఈ సున్నితమైన వ్యవహారంలో సాధారణ దర్యాప్తు సంస్థలు నిష్పాక్షికంగా విచారణ జరపలేవని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. మాజీ మంత్రి పీసీ శర్మ, రాష్ట్ర కార్యదర్శి విక్రమ్ మస్తాల్ భోపాల్‌లో సంయుక్తంగా మీడియాతో మాట్లాడుతూ, ప్రస్తుతం కొనసాగుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ఐటీ) విచారణ కేవలం పేరుకే జరుగుతోందని ఆరోపించారు. విరాళాల నగదు లెక్కించే దిగువస్థాయి ఉద్యోగులపై మాత్రమే చర్యలు తీసుకున్నారని, అసలు బాధ్యులపై ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదని విమర్శించారు. రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ప్రస్తుత కమిటీపై ప్రజల విశ్వాసం పూర్తిగా దెబ్బతిందని పేర్కొంటూ, దానిని వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కోట్లాది మంది సనాతన ధర్మ విశ్వాసులు, రామభక్తుల మనోభావాలతో ముడిపడిన ఈ అంశంలో నిజానిజాలు వెలికితీయాలంటే సైన్యం ఆధ్వర్యంలోనే సమగ్ర, నిష్పాక్షిక విచారణ జరగాల్సిన అవసరం ఉందని నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్రజలకు సైన్యంపైనే పూర్తి విశ్వాసం ఉందని విక్రమ్ మస్తాల్ పేర్కొన్నారు. మరోవైపు, నగదు లెక్కించే ఉద్యోగులు మాత్రమే ఇంత పెద్ద ఆర్థిక అక్రమానికి పాల్పడడం సాధ్యమేనా అని మాజీ మంత్రి పి.సి. శర్మ ప్రశ్నించారు. ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ వంటి ఉన్నతస్థాయి బాధ్యులపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన నిలదీశారు.

అసలు నిందితులను కాపాడుతున్నారు: అవిముక్తేశ్వరానంద

అయోధ్య రామాలయ విరాళాల దుర్వినియోగం ఆరోపణల వ్యవహారంలో శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ కోశాధికారి (ట్రెజరర్)ని రక్షించే ప్రయత్నం జరుగుతోందని జ్యోతిర్మఠ పీఠాధిపతి స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతి ఆరోపించారు. తన 81 రోజుల గోరక్షా ఏవం ధర్మయుద్ధ్ యాత్రలో భాగంగా బరేలీ, పీలీభీత్‌లలో బుధవారం నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మీడియాతో మాట్లాడిన స్వామి అవిముక్తేశ్వరానంద, రామాలయ విరాళాల దుర్వినియోగం వెనుక పెద్ద కుట్ర ఉందని ఆరోపించారు. ఈ కేసులో ట్రస్ట్ కోశాధికారి గోవింద్ దేవ్ గిరిని కాపాడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, అసలు బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. రామాలయ ట్రస్ట్ ఏర్పాటు తీరుపైనా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. రామమందిర నిర్మాణం కోసం న్యాయపోరాటం చేసిన ప్రముఖ ఆధ్యాత్మిక నేతలకు ట్రస్ట్‌లో తగిన ప్రాధాన్యం కల్పించలేదని ఆరోపించారు.

సైన్యంలో కీలక పదవుల్లో మార్పులు

- వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ బాధ్యతలు
- ఆర్మీ వైస్ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ సందీప్ జైన్ నియామకం
- మూడు దళాల్లో పలువురు సీనియర్ అధికారులకు కొత్త బాధ్యతలు

న్యూఢిల్లీ: భారత సాయుధ దళాల్లో కీలకస్థాయి నియామకాలు చేపట్టారు. భారత వైమానిక దళం (ఐఏఎఫ్) కొత్త వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ (వీసీఏఎస్)గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదే రోజు భారత భూసేన వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ సందీప్ జైన్ పదవీ బాధ్యతలు చేపట్టారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు వైమానిక దళంలో సేవలందించిన ఎయిర్ మార్షల్ నగేశ్ కపూర్ పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో అశుతోష్ దీక్షిత్‌ను నియమించారు. బాధ్యతలు స్వీకరించే ముందు దీక్షిత్ జాతీయ యుద్ధ స్మారకాన్ని సందర్శించి అమర జవాన్లకు నివాళులర్పించారు. అనంతరం వాయుసేన ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. 1986లో ఫైటర్ స్ట్రీమ్‌లో భారత వైమానిక దళంలో చేరిన దీక్షిత్‌కు 3,500 గంటలకు పైగా విమానయాన అనుభవం ఉంది. మిరాజ్–2000, మిగ్ శ్రేణి, జగ్వార్, హాక్, తేజస్ తదితర యుద్ధ విమానాలను నడిపారు. ప్రయోగాత్మక టెస్ట్ పైలట్, క్వాలిఫైడ్ ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్‌గా కూడా సేవలందించారు. ఆపరేషన్ సిందూర్, ఆపరేషన్ సఫేద్ సాగర్, ఆపరేషన్ రక్షక్‌తో పాటు పలు కీలక సైనిక విన్యాసాల్లో పాల్గొన్నారు. వీసీఏఎస్‌గా బాధ్యతలు చేపట్టే ముందు చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ (సీఐఎస్‌సీ)గా పనిచేశారు. ఇక 1988లో మహార్ రెజిమెంట్‌లో కమిషన్ పొందిన లెఫ్టినెంట్ జనరల్ సందీప్ జైన్ దాదాపు నాలుగు దశాబ్దాల సేవలో పలు కీలక కమాండ్, స్టాఫ్ బాధ్యతలు నిర్వహించారు. ఆయన స్థానంలో దక్షిణ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్–ఇన్–చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ రాజేశ్ పుష్కర్ నియమితులయ్యారు. జైపూర్ కేంద్రంగా ఉన్న సౌత్ వెస్టర్న్ కమాండ్‌కు లెఫ్టినెంట్ జనరల్ మోహిత్ మల్హోత్రా కొత్త కమాండర్‌గా బాధ్యతలు చేపట్టారు. మరోవైపు, చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్‌గా ఎయిర్ మార్షల్ తేజిందర్ సింగ్ బాధ్యతలు స్వీకరించగా, సౌత్ వెస్టర్న్ ఎయిర్ కమాండ్ అధిపతిగా ఎయిర్ మార్షల్ పి.వి. శివానంద్, సదర్న్ ఎయిర్ కమాండ్ చీఫ్‌గా ఎయిర్ మార్షల్ జస్వీర్ సింగ్ మాన్ పదవులు చేపట్టారు. ఈ మార్పులతో మూడు దళాల కీలక నాయకత్వంలో కొత్త బృందం బాధ్యతలు స్వీకరించింది.

డెంగీ నివారణపై అప్రమత్తంగా ఉండాలి

- ఢిల్లీలో పరిస్థితిపై కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా సమీక్ష
- నిఘాతో పాటు ఆస్పత్రుల సన్నద్ధత ముమ్మరం చేయాలని ఆదేశం

న్యూఢిల్లీ: డెంగీ వ్యాప్తి గరిష్ఠ స్థాయికి చేరుకునే సీజన్‌కు ముందు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా అధికారులను ఆదేశించారు. ఢిల్లీలో డెంగీ నివారణ చర్యలపై బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన వ్యాధి పర్యవేక్షణ, ఆస్పత్రుల సన్నద్ధత, దోమల నివారణ చర్యలు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను మరింత ముమ్మరం చేయాలని సూచించారు. సమావేశంలో దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఢిల్లీలో డెంగీ పరిస్థితి, ఆస్పత్రులు, స్థానిక సంస్థలు, ఢిల్లీ ప్రభుత్వ సన్నద్ధత, వ్యాధి పర్యవేక్షణ వ్యవస్థ, చికిత్సా విధానాలు, వెక్టర్ నియంత్రణ చర్యలపై అధికారులు మంత్రికి వివరించారు. వ్యాధి పర్యవేక్షణ, కేసుల గుర్తింపు, దోమల నియంత్రణ, చికిత్స, ప్రజల్లో అవగాహన వంటి అంశాలతో కూడిన సమగ్ర కార్యాచరణ ప్రణాళికను కూడా సమర్పించారు. డెంగీ నివారణకు రూపొందించిన జాతీయ వ్యూహం అమలును సమీక్షించిన నడ్డా.. ప్రస్తుతం డెంగీ కేసులు తక్కువగా ఉన్నప్పటికీ, మరణాల రేటు 0.11 శాతంగా ఉన్న నేపథ్యంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. రాబోయే నెలల్లో కేసులు పెరిగే అవకాశాన్ని ముందుగానే అంచనా వేసి అన్ని శాఖలు సిద్ధంగా ఉండాలని సూచించారు.

అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

పాఠశాలలు, కార్మిక శిబిరాలు, డెంగీ ప్రభావిత ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, జన్ భాగీదారి ద్వారా జన్ చేతన లక్ష్యంతో ప్రజాప్రతినిధులు, వార్డు కమిషనర్లు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు చురుకుగా పాల్గొనాలని కోరారు. జ్వరం కేసులు ఎక్కువగా నమోదవుతున్న ప్రాంతాల్లో దోమల నియంత్రణ చర్యలను వేగవంతం చేయాలని, వ్యాధి హాట్‌స్పాట్‌లను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఆస్పత్రుల్లో ప్రత్యేక వార్డులు, తగిన సంఖ్యలో పడకలు, రక్త నిల్వలు, నిర్ధారణ పరీక్షలు, మందులు, క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు ప్రతి డెంగీ కేసును సమయానికి నమోదు చేయాలని, ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని, జిల్లా స్థాయిలో ప్రతిరోజూ సమీక్షలు నిర్వహించాలని నడ్డా ఆదేశించారు. జూలైని యాంటీ డెంగీ మంత్‌గా నిర్వహిస్తూ దోమతెరల వినియోగం, పూర్తి చేతుల దుస్తులు ధరించడం వంటి నివారణ చర్యలపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేపట్టాలని పిలుపునిచ్చారు.

సెటిల్‌మెంట్ దరఖాస్తుదారులకు సెబీ హెల్ప్‌డెస్క్

- ప్రక్రియపై సందేహాల నివృత్తికి కొత్త సేవలు
- దరఖాస్తు దాఖలు నుంచి స్థితి తెలుసుకునే వరకు మార్గదర్శనం

న్యూఢిల్లీ: మూలధన మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ సెటిల్‌మెంట్ దరఖాస్తుదారుల కోసం ప్రత్యేక హెల్ప్‌డెస్క్ సేవలను బుధవారం ప్రారంభించింది. సెటిల్‌మెంట్ దరఖాస్తుల దాఖలు ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు, విధివిధానాలపై దరఖాస్తుదారులకు మార్గదర్శకత్వం అందించడమే ఈ సేవల ప్రధాన ఉద్దేశమని సెబీ వెల్లడించింది. ఈ హెల్ప్‌డెస్క్ ద్వారా సెటిల్‌మెంట్ ప్రక్రియకు సంబంధించిన సందేహాలకు సమాధానాలు ఇవ్వడంతో పాటు, దరఖాస్తు దాఖలు విధానం, సెబీ (సెటిల్‌మెంట్ ప్రొసీడింగ్స్) రెగ్యులేషన్స్–2018 ప్రకారం సూచనాత్మక సెటిల్‌మెంట్ మొత్తాన్ని లెక్కించే విధానం, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితిని తెలుసుకునే సౌకర్యం కల్పించనున్నారు. ఈ సేవలను వినియోగించుకునేందుకు అవసరమైన విధానాలను వివరిస్తూ యూజర్ మాన్యువల్‌ను కూడా సెబీ తన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.

టీవీకే కూటమి బలోపేతానికి వ్యూహరచన

- సమన్వయ కమిటీ, ఉమ్మడి కార్యాచరణ, కూటమి పేర్లపై త్వరలో తుది నిర్ణయం
- ముఖ్యమంత్రి విజయ్ అధ్యక్షతన మిత్రపక్షాల తొలి సమీక్ష సమావేశం

చెన్నై: తమిళనాడులో అధికార టీవీకే కూటమిని మరింత పటిష్ఠం చేసే దిశగా కీలక కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం (టీవీకే) వ్యవస్థాపకుడు సి. జోసెఫ్ విజయ్ అధ్యక్షతన బుధవారం జరిగిన మిత్రపక్షాల తొలి సమావేశంలో కూటమి భవిష్యత్ కార్యాచరణపై విస్తృత చర్చ జరిగింది. సమన్వయ కమిటీ ఏర్పాటు, ఉమ్మడి కనీస కార్యాచరణ (కామన్ మినిమమ్ ప్రోగ్రామ్) రూపొందించడం, కూటమికి అధికారిక పేరు ఖరారు చేయడం వంటి మూడు ప్రధాన అంశాలపై ఏకాభిప్రాయం వ్యక్తమైంది. ఈ సమావేశానికి తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు బి. మాణికం ఠాగూర్, కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం, వీసీకే అధ్యక్షుడు తోల్ తిరుమావళవన్, ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైకో, ఐయూఎంఎల్ అధ్యక్షుడు కె.ఎం. ఖాదర్ మొహిదీన్‌తో పాటు టీవీకే మంత్రులు, సీనియర్ నేతలు హాజరయ్యారు. ప్రభుత్వానికి బయటి నుంచి మాత్రమే మద్దతు ఇస్తున్నామని స్పష్టం చేస్తూ వామపక్ష పార్టీలు సమావేశానికి దూరంగా నిలిచాయి. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన మాణికం ఠాగూర్.. కూటమిని మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లే అంశాలపై అన్ని భాగస్వామ్య పార్టీలు నిర్మాణాత్మకంగా చర్చించాయని తెలిపారు. సమన్వయ కమిటీ ఏర్పాటు, ఉమ్మడి కార్యాచరణ రూపొందింపు, కూటమి పేరుపై తుది నిర్ణయాన్ని త్వరలో నిర్వహించనున్న తదుపరి సమావేశంలో తీసుకుంటామని వెల్లడించారు. కూటమి భాగస్వాములను మూడు విభాగాలుగా వర్గీకరించే ప్రతిపాదనపై కూడా చర్చించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వంలో భాగస్వాములైన పార్టీలు, బయట నుంచి మద్దతు ఇచ్చే పార్టీలు, స్నేహపూర్వక మిత్రపక్షాలుగా ఈ విభజన ఉండే అవకాశముందని చెప్పారు. టీవీకే ఇండియా కూటమిలో చేరే అంశంపై స్పందిస్తూ.. ప్రస్తుతం చర్చ పూర్తిగా తమిళనాడు రాజకీయాలకే పరిమితమైందని, జాతీయ స్థాయిలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మాణికం ఠాగూర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎంపీ ఎస్. జ్యోతిమణి మాట్లాడుతూ.. టీవీకే, దాని మిత్రపక్షాలన్నీ లౌకికవాదం సహా కీలక సిద్ధాంతాల విషయంలో ఒకే ఆలోచనతో ఉన్నాయని పేర్కొన్నారు. సమావేశంలో భాగస్వామ్య పార్టీల అభిప్రాయాలు, సూచనలను ముఖ్యమంత్రి విజయ్ సానుకూలంగా స్వీకరించారని, దీంతో కూటమి మరింత బలపడుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

పాకిస్థాన్‌లో ఘోర పడవ ప్రమాదం

- స్వాత్ లోయలో పడవ బోల్తా.. ఆరుగురు పర్యాటకులు మృతి
- ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు గల్లంతు

పెషావర్: పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా ప్రావిన్స్‌లో విషాదకర పడవ ప్రమాదం చోటుచేసుకుంది. స్వాత్ జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన కలామ్ లోయలో ఉన్న సైఫుల్లా సరస్సులో బుధవారం ఒక పడవ బోల్తాపడటంతో ఆరుగురు పర్యాటకులు మృతిచెందగా, మరో ముగ్గురు గల్లంతయ్యారు. పోలీసుల వివరాల ప్రకారం.. పడవలో ప్రయాణిస్తున్న మొత్తం తొమ్మిది మంది ఒకే కుటుంబానికి చెందినవారు. సరస్సులో విహారయాత్ర చేస్తున్న సమయంలో పడవ ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తాపడింది. సమాచారం అందుకున్న వెంటనే రెస్క్యూ 1122 బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. మహోదండ్ ప్రాంతం సమీపంలోని సరస్సులో నుంచి ఆరుగురి మృతదేహాలను వెలికితీయగా, గల్లంతైన మరో ముగ్గురి కోసం గాలింపు కొనసాగుతోంది. మృతులంతా పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన వారిగా అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ ప్రారంభించినట్లు అధికారులు వెల్లడించారు. ఘటనపై ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా ముఖ్యమంత్రి సోహైల్ అఫ్రిది ఆరా తీసి సంబంధిత అధికారుల నుంచి నివేదిక కోరారు. నిర్లక్ష్యం లేదా విధి నిర్వహణలో లోపం తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

దేశ విభజన తర్వాత వచ్చిన వారు పోరాట యోధులు

- మాతృభూమి, ధర్మం కోసం సర్వస్వం త్యాగం చేశారు
- ఉపాధితో పాటు విలువలతో కూడిన విద్య అవసరం
- ఆర్ఎస్ఎస్ సంఘ్‌చాలక్ మోహన్ భగవత్



నాగ్‌పూర్: దేశ విభజన అనంతరం పాకిస్థాన్ నుంచి భారత్‌కు వచ్చిన వారిని శరణార్థులుగా పిలవడం సరైన పదం కాదని, వారు మాతృభూమి, ధర్మం కోసం పోరాడిన పోరాట యోధులు అని ఆర్ఎస్ఎస్ సంఘ్‌చాలక్ మోహన్ భగవత్ పేర్కొన్నారు. నాగ్‌పూర్‌లో సింధు ఎడ్యుకేషన్ సొసైటీ 75వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో బుధవారం ఆయన మాట్లాడారు. దేశ విభజన సమయంలో ఎంతో కష్టనష్టాలు భరించి, తరతరాలుగా సంపాదించిన ఆస్తులు, భూములు, వ్యాపారాలను వదులుకుని భారత్‌కు వచ్చిన వారు కేవలం నివాసం కోసం రాలేదని భగవత్ అన్నారు. భయభ్రాంతులు లేకుండా తమ మతాన్ని ఆచరించేందుకు, భారతదేశంలో జీవించాలనే సంకల్పంతోనే వారు ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. వారు శరణార్థులు కాదు. పరిస్థితుల వల్ల నిరాశ్రయులైనప్పటికీ వారిని అలా పిలవడం సరికాదు. మాతృభూమి, ధర్మం పట్ల ప్రేమతో పోరాడిన యోధులు వారు. దేశాన్ని సమైక్యంగా ఉంచడంలో మనమంతా ఓడిపోయాం. కానీ వారు సంపదను కాదు.. దేశాన్ని, ధర్మాన్ని ఎంచుకున్నారు అని భగవత్ వ్యాఖ్యానించారు. సింధు ఎడ్యుకేషన్ సొసైటీ 75 ఏళ్ల ప్రయాణాన్ని ప్రస్తావిస్తూ, ఇలాంటి సందర్భాలు సంస్థలు తమ లక్ష్యాలను సమీక్షించుకునేందుకు అవకాశమని చెప్పారు. జీవితంలో ప్రతికూల పరిస్థితులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా మళ్లీ నిలబడేందుకు ప్రయత్నించాలన్నారు. కష్టాల నుంచి పారిపోయే వారు ముందుగానే ఓటమిని అంగీకరించినట్లేనని అభిప్రాయపడ్డారు. ఉపాధి కోసం విద్య అవసరమే అయినప్పటికీ, అదే విద్య యొక్క అంతిమ లక్ష్యం కాదని భగవత్ పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సును కోరుకునే ఉత్తమ వ్యక్తులను తీర్చిదిద్దడమే విద్య యొక్క అసలు ఉద్దేశమని ఆయన అన్నారు.

ఏడాదిలో రూ.10వేల కోట్లకు పైగా ఆదాయం

- క్రిప్టోతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు భారీ లాభాలు
- ఆర్థిక వెల్లడి పత్రాల్లో సంచలన వివరాలు
- క్రిప్టో వ్యాపారాల నుంచే 1.2 బిలియన్ డాలర్ల ఆదాయం
- ట్రంప్ వ్యాపారాలపై మళ్లీ ప్రయోజనాల సంఘర్షణ చర్చ

న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత ఏడాది తన క్రిప్టోకరెన్సీ వ్యాపారాల ద్వారా సుమారు 1.2 బిలియన్ అమెరికన్ డాలర్ల (రూ.10 వేల కోట్లకుపైగా) ఆదాయం పొందినట్లు అమెరికా గవర్నమెంట్ ఎథిక్స్ కార్యాలయం నివేదికలు వెల్లడించాయి. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ట్రంప్ సంప్రదాయ రియల్ ఎస్టేట్ వ్యాపారాల కంటే క్రిప్టో రంగమే అత్యధిక ఆదాయ వనరుగా మారినట్లు ఇవి స్పష్టం చేస్తున్నాయి. ప్రభుత్వ నైతిక ప్రమాణాల కార్యాలయానికి (ఆఫీస్ ఆఫ్ గవర్నమెంట్ ఎథిక్స్) సమర్పించిన వివరాల ప్రకారం, ట్రంప్‌కు చెందిన వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ సంస్థ క్రిప్టో గవర్నెన్స్ టోకెన్ల విక్రయాల ద్వారా 500 మిలియన్ డాలర్లకు పైగా ఆదాయం ఆర్జించింది. అలాగే సీఐసీ డిజిటల్ ఎల్ఎల్‌సీ సంస్థ ట్రంప్ చిత్రంతో విడుదల చేసిన మీమ్ కాయిన్ల విక్రయాల ద్వారా 600 మిలియన్ డాలర్లకుపైగా ఆదాయం పొందింది. క్రిప్టోతో పాటు ట్రంప్ పేరుతో విక్రయించిన బైబిళ్లు, గడియారాలు, షూస్, ఇతర వస్తువుల విక్రయాల ద్వారానూ మిలియన్ల డాలర్ల ఆదాయం వచ్చినట్లు వెల్లడైంది. ట్రంప్ బ్రాండ్ గడియారాల విక్రయాల ద్వారానే 4.7 మిలియన్ డాలర్లు సమకూరినట్లు నివేదిక పేర్కొంది. ఇక విదేశాల్లో హోటళ్లు, రిసార్టులు, రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల విస్తరణ కూడా ట్రంప్ వ్యాపారాలకు గణనీయమైన ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా, ఖతార్, రొమేనియా, వియత్నాం వంటి దేశాల్లోని ప్రాజెక్టుల నుంచి మిలియన్ల డాలర్ల ఆదాయం నమోదైంది. ఫ్లోరిడాలోని ట్రంప్‌కు చెందిన మార్–ఎ–లాగో రిసార్ట్ ఆదాయం కూడా గత ఏడాదితో పోలిస్తే 50 శాతం పెరిగింది.

మరోసారి చర్చకు..

అయితే ట్రంప్ ప్రభుత్వం క్రిప్టో రంగానికి అనుకూల విధానాలు అమలు చేస్తుండటంతో, అదే సమయంలో ఆయనకు చెందిన క్రిప్టో వ్యాపారాలు భారీగా లాభపడడం ప్రయోజనాల సంఘర్షణ (కాన్ఫ్లిక్ట్ ఆఫ్ ఇంటరెస్ట్)పై మరోసారి చర్చకు దారితీసింది. మరోవైపు ఈ టోకెన్లు, మీమ్ కాయిన్లలో పెట్టుబడులు పెట్టిన పలువురు ఇన్వెస్టర్లు భారీ నష్టాలు చవిచూశారని నివేదిక పేర్కొంది. ఈ వివరాలపై స్పందించిన ట్రంప్.. తన సంపద పెరగడానికి ప్రధాన కారణం స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులేనని, తాను ఇతర పెట్టుబడిదారుల మాదిరిగానే లాభాలు పొందుతున్నానని వ్యాఖ్యానించారు. కాగా, ట్రంప్ తన వ్యాపారాలను కుమారుల ఆధ్వర్యంలోని ట్రస్ట్‌కు అప్పగించారని, ఎలాంటి నైతిక ఉల్లంఘనలు జరగలేదని వైట్‌హౌస్ మరోసారి స్పష్టం చేసింది.

రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- మంటలు చెలరేగడంతో ఏడుగురి సజీవ దహనం

దౌసా: రాజస్థాన్‌లో బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. దౌసా జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సు, నిలిపి ఉంచిన ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే వాహనాల్లో మంటలు చెలరేగడంతో ఘటనా స్థలంలోనే ఏడుగురు ప్రయాణికులు సజీవద హనమయ్యారు. స్థానిక సమాచారం ప్రకారం.. బస్సు వేగంగా వెళ్తూ రోడ్డు పక్కన ఉన్న ట్రక్కును వెనుక వైపు నుంచి వేగంగా ఢీకొట్టింది. ఢీకొట్టిన తీవ్రతకు క్షణాల వ్యవధిలోనే బస్సులో భారీగా మంటలు వ్యాపించాయి. ప్రయాణికులు నిద్రమత్తులో ఉండటంతో ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే మంటలు బస్సు మొత్తాన్ని చుట్టుముట్టాయి. ఏడుగురు ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయ పడ్డారు. వారిని వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. 22 మంది ప్రయాణికులు స్వల్ప గాయాలతో ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ÷ర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రమాదానికి అతివేగమే కారణమా లేక డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడం వల్ల జరిగిందా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

టీమిండియాకు నిరాశ!

- భారత్-ఇంగ్లండ్ తొలి టీ20 వర్షార్పణం
- అర్ధ సెంచరీలతో రాణించిన అభిషేక్, శ్రేయస్
- 4న మాంచెస్టర్ వేదికగా రెండో మ్యాచ్

చెస్టర్-లీ-స్ట్రీట్: ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో తొలి మ్యాచ్‌ను వరుణుడు అడ్డుకున్నాడు. బ్యాటింగ్‌లో మెరుగైన ప్రదర్శనతో భారత్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 189 పరుగుల భారీ స్కోరు నమోదు చేసినా, ఇంగ్లండ్ ఇన్నింగ్స్ ప్రారంభానికి ముందే భారీ వర్షం కురవడంతో ఒక్క బంతి కూడా పడకుండానే మ్యాచ్‌ను అంపైర్లు రద్దు చేశారు. దీంతో ఇరు జట్లకు చెరో పాయింట్ లభించింది. అంతకుముందు టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సంజూ శాంసన్, ఇషాన్ కిషన్‌లు కేవలం ఆరు పరుగులకే ఔటవడంతో జట్టు ఒత్తిడిలో పడింది. అయితే యువ ఓపెనర్ అభిషేక్ శర్మ తన సహజ దూకుడుతో ఇన్నింగ్స్‌కు ఊపు తీసుకొచ్చాడు. మరోవైపు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఓపికగా ఆడుతూ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 82 పరుగులు జోడించి భారత్‌ను పటిష్ఠ స్థితిలో నిలిపారు.

20బంతుల్లోనే హాఫ్ సెంచరీ

ఇంగ్లండ్ పేసర్లపై ఎదురుదాడికి దిగిన అభిషేక్ కేవలం 20 బంతుల్లోనే అర్ధసెంచరీ పూర్తి చేసి ప్రత్యర్థి బౌలర్లపై పూర్తి ఆధిపత్యం చెలాయించాడు. 24 బంతుల్లో 59 పరుగులు (7 ఫోర్లు, 3 సిక్సర్లు) చేసిన అతడు సామ్ కరన్ బౌలింగ్‌లో ఎల్‌బీగా వెనుదిరిగాడు. అభిషేక్ ఔటైన తర్వాత శ్రేయస్ బాధ్యతను భుజాన వేసుకొని చక్కటి షాట్లతో స్కోరును ముందుకు నడిపించాడు. 38 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసిన అతడు 47 బంతుల్లో 68 పరుగులు (6 ఫోర్లు, 2 సిక్సర్లు) చేసి సాకిబ్ మహ్మూద్ బౌలింగ్‌లో ఎల్‌బీగా ఔటయ్యాడు. టీ20ల్లో ఇది అతడి తొమ్మిదో అర్ధసెంచరీ కాగా, కెప్టెన్‌గా తొలి 50పరుగుల ఇన్నింగ్స్ కావడం విశేషం. చివరి ఓవర్లలో శివమ్ దూబే వేగంగా ఆడి 21 బంతుల్లో అజేయంగా 42 పరుగులు చేయడంతో భారత్ 189 పరుగుల గౌరవప్రద స్కోరు అందుకుంది. చివరి ఐదు ఓవర్లలోనే భారత్ 54 పరుగులు రాబట్టింది. ఇంగ్లండ్ బౌలర్లలో సాకిబ్ మహ్మూద్ మూడు వికెట్లతో రాణించాడు. 190 పరుగుల లక్ష్యంతో ఇంగ్లండ్ బ్యాటింగ్‌కు దిగాల్సి ఉండగా ఇన్నింగ్స్ విరామ సమయంలో వర్షం మొదలైంది. ఆ తర్వాత కూడా ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో ఐదు ఓవర్లకు కుదించి మ్యాచ్‌ను నిర్వహించే అవకాశమూ లేకుండా పోయింది. దీంతో అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండో టీ20 జూలై 4న మాంచెస్టర్‌లో జరగనుంది.

గాయపడ్డా డబుల్స్‌పైనే గురి!

- తొలి మ్యాచ్‌లోనే సెరీనాకు మోకాలి సమస్య
- వైద్య సిబ్బంది పర్యవేక్షణలో చికిత్స
- సోదరి వీనస్‌తో కలిసి బరిలోకి దిగేందుకు సన్నాహాలు

లండన్: దాదాపు నాలుగేళ్ల విరామం తర్వాత వింబుల్డన్‌లో సింగిల్స్‌కు తిరిగొచ్చిన అమెరికా టెన్నిస్ దిగ్గజం సెరీనా విలియమ్స్‌కు తొలి మ్యాచ్‌లోనే స్వల్ప గాయం అయింది. తొలి రౌండ్‌లో ఆస్ట్రేలియా యువ క్రీడాకారిణి మాయా జాయింట్ చేతిలో 3-6, 7-6 (8-6), 3-6తో ఓడిన 44 ఏళ్ల సెరీనా తొలి సెట్ చివర్లో కుడి మోకాలికి గాయమైనట్లు ఆమె ఏజెంట్ జిల్ స్మోలర్ వెల్లడించారు. అయితే మ్యాచ్ మధ్యలో సెరీనా వైద్య సహాయం తీసుకోకుండా పోరును పూర్తి చేసింది. అనంతరం మీడియా సమావేశానికి హాజరుకాకపోయినా, వింబుల్డన్ మరియు డబ్ల్యూటీఏ వైద్య బృందాల సూచన మేరకే ఆమెకు మినహాయింపు ఇచ్చినట్లు ఏజెంట్ తెలిపారు. మ్యాచ్ ముగిసిన తర్వాత ఆమె స్వయంగా నడుచుకుంటూ కోర్టు నుంచి బయటకు వెళ్లిందని, ఈ వారంలో సోదరి వీనస్ విలియమ్స్‌తో కలిసి డబుల్స్ మ్యాచ్‌లో బరిలోకి దిగేందుకు అవసరమైన సన్నాహాలు చేస్తోందని పేర్కొన్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో స్పందించిన సెరీనా, మళ్లీ వింబుల్డన్ గడ్డి కోర్టులో ఆడటం ఎంతో ఆనందంగా అనిపించిందని తెలిపింది. తనకు వైల్డ్‌కార్డు అవకాశం కల్పించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపిన ఆమె, తాను ప్రేమించిన ఆట కోసం ఏ వయసులోనైనా మళ్లీ ప్రయత్నించవచ్చని తన ఇద్దరు కుమార్తెలు ప్రత్యక్షంగా చూడటం మరింత సంతోషాన్ని కలిగించిందని పేర్కొంది. ప్రత్యర్థి మాయా జాయింట్‌కు అభినందనలు తెలియజేస్తూ, తనకు అభిమానులు అందించిన ఆదరణను ఎప్పటికీ మరువలేనని చెప్పింది.

కేన్ డబుల్!

- ప్రి క్వార్టర్స్‌లోకి ఇంగ్లండ్
- రెండు గోల్స్‌తో హీరోగా నిలిచిన హ్యారీ కేన్
- కాంగోపై 2-1తో అద్భుత విజయం

అట్లాంటా: ప్రపంచకప్‌లో ఇంగ్లండ్ నాకౌట్ ప్రయాణం కొనసాగింది. రౌండ్ ఆఫ్-32లో కాంగో నుంచి గట్టి సవాల్‌ను ఎదుర్కొన్న ఇంగ్లండ్ చివరికి 2-1తో విజయాన్ని సొంతం చేసుకుంది. అట్లాంటాలో బుధవారం జరిగిన మ్యాచ్‌లో తొలి గోల్‌ను సమర్పించుకున్న ఇంగ్లండ్‌ను కెప్టెన్ హ్యారీ కేన్ రెండు గోల్స్ గట్టెక్కించాయి. ఈ విజయంతో ఇంగ్లండ్ ప్రిక్వార్టర్స్ (రౌండ్ ఆఫ్-16)కు చేరి సహఆతిథ్య దేశం మెక్సికోతో తలపడే హక్కు దక్కించుకుంది. మ్యాచ్ ప్రారంభమైన ఏడో నిమిషంలోనే బ్రియాన్ సిపెంగా గోల్‌తో కాంగోకు ఆధిక్యం అందించాడు. అనూహ్యంగా వెనుకబడిన ఇంగ్లండ్ ఆ తర్వాత వరుస దాడులతో ఒత్తిడి పెంచినా కాంగో గోల్‌కీపర్ లయనెల్ ఎంపాసి అసాధారణ ప్రదర్శనతో తొలార్ధం మొత్తం ప్రత్యర్థిని నిరాశపరిచాడు. జూడ్ బెల్లింగ్‌హామ్ చేసిన మూడు గోల్ ప్రయత్నాలను అడ్డుకోవడంతో పాటు హ్యారీ కేన్ శక్తివంతమైన షాట్‌ను కూడా నిలువరించాడు. మరోవైపు యోయానే విస్సా కొట్టిన షాట్ పోస్టును తాకడంతో కాంగో అవకాశం చేజారింది.

Business బిజినెస్

మార్కెట్‌కు జోష్

- రెండు రోజుల నష్టాలకు బ్రేక్ 443 పాయింట్లు ఎగిసిన సెన్సెక్స్
- 24వేల మార్క్ దాటిన నిఫ్టీ

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్ బుధవారం లాభాలతో ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు వచ్చినప్పటికీ, ముడిచమురు ధరలు తగ్గుముఖం పట్టడం, ఎఫ్ఎంసీజీ, బ్యాంకింగ్, ఫైనాన్షియల్, రియాల్టీ రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతు లభించడంతో సూచీలు రెండు రోజుల నష్టాలకు బ్రేక్ వేశాయి. సెన్సెక్స్ స్వల్ప లాభాలతో ప్రారంభమై రోజంతా సానుకూల ధోరణిలో కొనసాగి ఇంట్రాడేలో 77,110.08 పాయింట్ల గరిష్ఠాన్ని తాకింది. చివరకు 443.97 పాయింట్లు లాభపడి 76,922.64 వద్ద ముగిసింది. నిఫ్టీ 140.10 పాయింట్లు పెరిగి 24,005.85 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో ఎటర్నెల్, ఏషియన్ పెయింట్స్, హిందూస్థాన్ యూనిలీవర్, మహీంద్రా అండ్ మహీంద్రా, అదానీ పోర్ట్స్ షేర్లు లాభపడగా.. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, టీసీఎస్, టాటా స్టీల్, ఇన్ఫోసిస్, ఎల్అండ్‌టీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. డాలర్‌తో రూపాయి మారక విలువ 95.23గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ ముడిచమురు బ్యారెల్ ధర 72.34 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు ధర 3,987 డాలర్ల వద్ద కొనసాగింది.

తగ్గిన వాణిజ్య సిలిండర్ ధర

19 కిలోల ఎల్పీజీపై రూ.183 తగ్గింపు

- ఇంధన సరఫరా మెరుగుదలతో చమురు సంస్థల నిర్ణయం
- పెట్రోల్, డీజిల్, విమాన ఇంధన ధరల్లోనూ తగ్గింపు

న్యూఢిల్లీ: వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులకు ఊరటనిస్తూ 19 కిలోల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరపై రూ.183 తగ్గించినట్లు చమురు సంస్థలు ప్రకటించాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గడం, ఎల్పీజీ సరఫరా పరిస్థితులు మెరుగుపడటం నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నాయి. దీంతో ఢిల్లీలో వాణిజ్య సిలిండర్ ధర రూ.3,113 నుంచి రూ.2,930కు తగ్గింది. ఇప్పటికే హోటళ్లు, రెస్టారెంట్లు వంటి వాణిజ్య వినియోగదారులకు వంటగ్యాస్ సరఫరాపై విధించిన ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసి, యుద్ధానికి ముందు ఉన్న స్థాయిలో సరఫరాను పునరుద్ధరించింది.

దేశీయ ఉత్పత్తి పెరగడం, దిగుమతులు మెరుగుపడటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పెట్రోలియం శాఖ తెలిపింది. మరోవైపు ప్రైవేటు రంగ సంస్థ నయారా ఎనర్జీ పెట్రోల్‌పై లీటరుకు రూ.5, డీజిల్‌పై రూ.3 తగ్గించింది. అలాగే ముడి చమురు ధరలు తగ్గడంతో విమాన ఇంధనం ధర కూడా లీటరుకు రూ.5 తగ్గి రూ.115 నుంచి రూ.110కు చేరింది. ఈ తగ్గింపు దేశీయ విమాన సేవలకు వర్తించనుంది.

జీఎస్టీ వసూళ్ల జోరు

- దేశవ్యాప్తంగా ఒక్క జూన్‌లోనే రూ.1.95 లక్షల కోట్ల ఆదాయం
- గతేడాదితో పోలిస్తే 14 శాతం వృద్ధి
- తెలంగాణకు రూ.5,050 కోట్లు.. ఏపీకి రూ.3,548 కోట్లు

న్యూఢిల్లీ: దేశంలో జూన్ నెలలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు రూ.1.95 లక్షల కోట్లకు చేరినట్లు కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించింది. గతేడాది ఇదే నెలతో పోలిస్తే 14 శాతం వృద్ధి నమోదైంది. ఇందులో దేశీయ లావాదేవీల ద్వారా రూ.1.35 లక్షల కోట్లు, దిగుమతులపై రూ.60 వేల కోట్లు వసూలయ్యాయి. దిగుమతులపై జీఎస్టీ వసూళ్లు వార్షిక ప్రాతిపదికన 34.6 శాతం పెరిగాయి. జూన్ నెలలో రూ.32,436 కోట్ల మేర రీఫండ్లు జారీ చేయగా, వాటిని సర్దుబాటు చేసిన తర్వాత నికర జీఎస్టీ ఆదాయం రూ.1.62 లక్షల కోట్లుగా నమోదైంది. రాష్ట్రాల వారీగా చూస్తే, తెలంగాణలో జూన్ నెలలో స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.5,050 కోట్లు నమోదు కాగా, గతేడాదితో పోలిస్తే 11 శాతం వృద్ధి నమోదైంది. సర్దుబాటు అనంతరం రాష్ట్ర నికర జీఎస్టీ ఆదాయం రూ.3,994 కోట్లుగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.3,548 కోట్లు నమోదై, ఐదు శాతం వృద్ధి కనిపించింది. సర్దుబాటు తర్వాత రాష్ట్ర నికర ఆదాయం రూ.3,144 కోట్లుగా నమోదైంది.

వాట్సప్ యూజర్ నేమ్ ఫీచర్‌కు బ్రేక్

- మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ మెటాకు కేంద్రం నోటీసులు
- అప్పటివరకు భారత్‌లో ఫీచర్ అమలు నిలిపివేత
- మోసాలు, దుర్వినియోగంపై సైబర్ నిపుణుల ఆందోళన

న్యూఢిల్లీ: వాట్సప్‌లో ప్రవేశపెట్టనున్న యూజర్‌నేమ్ ఫీచర్‌పై కేంద్ర ప్రభుత్వం మెటాకు నోటీసులు జారీ చేసింది. మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ, అప్పటివరకు భారతీయ వినియోగదారులకు ఈ ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకురావద్దని సూచించింది. ఈ అంశంపై సంబంధిత సంప్రదింపులు పూర్తైన తర్వాతే తదుపరి నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. ఫోన్ నంబర్‌ను గోప్యంగా ఉంచుతూ కేవలం యూజర్‌నేమ్ ద్వారా చాట్ చేసే సదుపాయాన్ని వాట్సప్ తీసుకురానుంది. ఇందులో 3 నుంచి 35 అక్షరాల వరకు యూజర్‌నేమ్‌ను ఎంచుకునే అవకాశం ఉండగా, ప్రముఖులు లేదా అత్యున్నత వ్యక్తుల పేర్లను అనుమతించబోమని సంస్థ తెలిపింది. పెద్ద గ్రూపుల్లో కూడా ఫోన్ నంబర్ బహిర్గతం కాకుండా గోప్యతకు రక్షణ కల్పించడమే ఈ ఫీచర్ ఉద్దేశమని వాట్సప్ పేర్కొంటోంది.

మోసాలకు పాల్పడే అవకాశం

అయితే, సుపరిచిత వ్యక్తుల పేర్లతో నకిలీ యూజర్‌నేమ్‌లు సృష్టించి మోసాలకు పాల్పడే అవకాశం ఉందని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. యూజర్‌నేమ్‌లను ఊహించి అపరిచితులు నేరుగా సందేశాలు పంపే అవకాశం ఉండటంతో స్పామ్ సందేశాలు, ఆన్‌లైన్ మోసాలు పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తగిన భద్రతా చర్యలు లేకుంటే ఈ ఫీచర్ దుర్వినియోగానికి దారితీసే అవకాశం ఉందన్న అభిప్రాయాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంది.


Priya
Username
@
Create a username for phone number privacy
People who have your number will continue to see it. Learn more
Create Username
← Username
@
Create a username for phone number privacy
People who have your number will continue to see it. More about usernames
You can share your username instead of your number when telling someone how to contact you.
People you're already talking to will see that you created a username.
Create Username

ఉత్పత్తి ఇంజినీరింగ్, డిజిటల్ పరిష్కారాల రంగంలో ప్రముఖ సంస్థ టాటా టెక్నాలజీస్, ప్రపంచ ఆటోమొబైల్ విడిభాగాల తయారీ సంస్థ టెన్నెకోతో తమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరో దశకు తీసుకెళ్లింది. ఈ విస్తరించిన ఒప్పందంలో భాగంగా టెన్నెకో వచ్చే ఐదేళ్లలో 100 మిలియన్ అమెరికన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెట్టనున్నట్లు టాటా టెక్నాలజీస్ వెల్లడించింది. టాటా గ్రూప్ ప్రధాన కార్యాలయంలో జూన్ 30న ఇరు సంస్థలు ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయి. సాంకేతిక నైపుణ్యం, డిజిటల్ ఆవిష్కరణలు, వ్యాపార రూపాంతరం, దీర్ఘకాలిక వృద్ధి లక్ష్యాల సాధనలో కలిసి ముందుకు సాగాలనే సంకల్పాన్ని ఈ సందర్భంగా పునరుద్ఘాటించాయి. 2021లో ప్రారంభమైన ఈ భాగస్వామ్యం ఇప్పటికే టెన్నెకో ఇంజినీరింగ్, వ్యాపార మార్పు కార్యక్రమాలకు కీలకంగా తోడ్పడుతోంది. తాజా ఒప్పందంతో ఈ సహకారం మరింత విస్తరించి, ఉత్పత్తుల రూపకల్పన, అభివృద్ధి, పనితీరు మెరుగుదల, ప్రపంచవ్యాప్తంగా కార్యకలాపాల సామర్థ్య పెంపుపై దృష్టి సారించనుంది. పుణెలోని టాటా టెక్నాలజీస్ గ్లోబల్ ఇంజినీరింగ్ సెంటర్ ఈ ప్రాజెక్టుకు ప్రధాన కేంద్రంగా వ్యవహరించనుంది.

నా గిఫ్ట్ నేనే ఇచ్చుకున్నా!

‘సంక్రాంతికి వస్తున్నాం’ సినిమాతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి ఐశ్వర్య రాజేష్ ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఈ సినిమా విజయానంతరం ఆమెకు మరిన్ని అవకాశాలు రావడంతో కెరీర్ వేగంగా సాగుతోంది. తాజాగా ఆమె నటించిన ‘ఇసకపట్నం’ చిత్రం విడుదలకు సిద్ధమవుతుండగా, ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఈ సందర్భంగా సినిమా విషయాలతో పాటు తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలను కూడా పంచుకుంటున్నారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో సెల్ఫ్ లవ్ గురించి మాట్లాడిన ఐశ్వర్య, ముందుగా మనల్ని మనం ప్రేమించుకోవడం నేర్చుకున్న తర్వాతే ఇతరులను ప్రేమించగలమని అభిప్రాయపడ్డారు. కష్టపడి పని చేసిన తర్వాత ఆ కృషికి గుర్తింపుగా మన కోసం మనం ఖర్చు పెట్టుకోవడంలో ఎలాంటి తప్పు లేదని, అది ప్రత్యేకమైన సంతృప్తిని ఇస్తుందని పేర్కొన్నారు. ఇదే ఇంటర్వ్యూలో యాంకర్ మీ దగ్గర ఉన్న అత్యంత ఖరీదైన వస్తువు ఏమిటని ప్రశ్నించగా, ఐశ్వర్య తన వద్ద ఉన్న రూ.15 లక్షల విలువైన వాచ్ గురించి వెల్లడించారు. ప్రతి సినిమా పూర్తయిన తర్వాత లేదా ఒక ప్రాజెక్ట్ సమయంలో తనకు నచ్చిన వస్తువును తనకు తానే బహుమతిగా కొనుగోలు చేసుకోవడం తన అలవాటని చెప్పారు. ఈ క్రమంలోనే ఇప్పటివరకు తాను కొనుగోలు చేసిన అత్యంత ఖరీదైన వస్తువు ఈ వాచ్ అని, దాని విలువ రూ.15 లక్షలు అని వెల్లడించారు. తన దగ్గర ఉన్న అన్ని వాచీల్లో ఇదే అత్యంత ఖరీదైనదని, ఈ బహుమతిని మరెవరో కాదు తానే తనకు ఇచ్చుకున్నానని గర్వంగా చెప్పారు. గత ఏడాది ‘సంక్రాంతికి వస్తున్నాం’ సినిమా విజయానంతరం ఈ విలాసవంతమైన వాచ్‌ను కొనుగోలు చేసినట్లు తెలిపారు.

ఆ సినిమా నుంచి తప్పుకున్న బన్నీ!

స్టార్ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించనున్న ‘గాడ్ ఆఫ్ వార్’ ప్రాజెక్ట్‌కు హీరోగా ఎన్టీఆర్ పేరును అధికారికంగా ప్రకటించడంతో గత కొంతకాలంగా కొనసాగుతున్న పలు ఊహాగానాలకు తెరపడింది. ఈ చిత్రంలో ఎన్టీఆర్ స్థానంలో అల్లు అర్జున్ నటించనున్నారనే వార్తలు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం కాగా, అభిమానుల మధ్య కూడా చర్చలు, ఫ్యాన్ వార్స్ చోటుచేసుకున్నాయి. అయితే ఈ భారీ మైథలాజికల్ ప్రాజెక్ట్‌లో అల్లు అర్జున్ ఎందుకు భాగం కాలేదనే విషయంపై ప్రస్తుతం సినీ వర్గాల్లో ఆసక్తికర సమాచారం వినిపిస్తోంది.

సినీ వర్గాల సమాచారం ప్రకారం, త్రివిక్రమ్ ఈ కథను మొదటి నుంచి ఎన్టీఆర్‌ను దృష్టిలో పెట్టుకుని సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అయితే గత ఏడాది అల్లు అర్జున్ చేతిలో అట్లీ సినిమా మినహా మరో ప్రాజెక్ట్ లేకపోవడంతో, ఈ చిత్రాన్ని తనతో చేయాలని త్రివిక్రమ్‌ను స్వయంగా కోరినట్లు టాక్ వినిపిస్తోంది. అదే సమయంలో త్రివిక్రమ్, ఎన్టీఆర్ ఈ ప్రాజెక్ట్ విషయంలో ఎలాంటి ప్రకటన చేయకుండా నిశ్శబ్దంగా ఉన్నారని సమాచారం. అనంతరం అల్లు అర్జున్ అనూహ్యంగా దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి అధికారిక ప్రకటన చేశారు. దీంతో బన్నీ మరో ప్రాజెక్ట్ వైపు వెళ్లడంతో, సరైన సమయం చూసి త్రివిక్రమ్ ఎన్టీఆర్‌తో ‘గాడ్ ఆఫ్ వార్’ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అంటే ఈ ప్రాజెక్ట్ నుంచి అల్లు అర్జున్‌ను తొలగించారనే ప్రచారం కంటే, ఆయనే ఇతర సినిమాలతో ముందుకు వెళ్లినట్లు సినీ సర్కిల్స్‌లో చర్చ జరుగుతోంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక స్పష్టత రావాల్సి ఉంది. ఇక త్రివిక్రమ్ తన తొలి ఎంపికగా భావించిన ఎన్టీఆర్‌తోనే ఈ భారీ పాన్ ఇండియా విజువల్ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నారు.

స్పైడర్ మ్యాన్‌తో మెస్సీ

ప్రపంచవ్యాప్తంగా సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న హాలీవుడ్ చిత్రాల్లో ‘స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే’ ఒకటి. టామ్ హోలాండ్, జెండయా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా జూలై 31న విడుదల కానుండగా, ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా, ప్రమోషన్లు కూడా జోరుగా కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో ఫుట్‌బాల్ అభిమానులకు ఆసక్తికర అంశం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రముఖ ఫుట్‌బాల్ ఆటగాడు మెస్సీ తాజాగా ‘స్పైడర్ మ్యాన్’ ప్రమో వీడియోలో కనిపించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ అంశం సినిమాకు మరింత క్రేజ్ తీసుకొచ్చిందని అభిమానులు చర్చించుకుంటున్నారు. మరోవైపు కేవలం 20 సెకన్ల పాటు కనిపించేందుకు మెస్సి భారీ పారితోషికం అందుకున్నట్లు హాలీవుడ్ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. దాదాపు 15 మిలియన్ డాలర్లు, అంటే భారత కరెన్సీలో రూ.140 కోట్లకు పైగా ఆయనకు చెల్లించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ధృవీకరణ వెలువడలేదు.

‘టాక్సిక్’ విజువల్ వండర్

‘కేజీఎఫ్’ సిరీస్ విజయాల తర్వాత హీరో యశ్ నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం ‘టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్–అప్స్’పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాపై నటి హ్యూమా ఖురేషీ చేసిన వ్యాఖ్యలు మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన తొమ్మిది నిమిషాల ఫుటేజ్‌ను వీక్షించిన హ్యూమా, ఈ సినిమా ప్రేక్షకులకు ఓ అద్భుతమైన విజువల్ అనుభూతిని అందించబోతోందని పేర్కొన్నారు. యశ్‌తో కలిసి పనిచేసిన తర్వాత ఆయనకు తాను అభిమానిగా మారిపోయానని చెప్పారు. ఇంతకుముందు యశ్‌ను ఒక పెద్ద స్టార్‌గా, భారీ అభిమాన వర్గం ఉన్న నటుడిగా మాత్రమే భావించేదాన్నని, అయితే ఆయన పని చేసే తీరు, సినిమాపై చూపే అంకితభావాన్ని ప్రత్యక్షంగా చూసిన తర్వాత ఎన్నో విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. ఈ సినిమా తర్వాత యశ్ అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు పొందుతారని హ్యూమా అభిప్రాయపడ్డారు.

ఇటీవల సినిమాలోని కొన్ని సన్నివేశాలను చూసిన తాను, ఇప్పటివరకు అలాంటి విజువల్స్ ఏ సినిమాలోనూ చూడలేదని, ఆ సన్నివేశాలు అభిమానులను తప్పకుండా ఆకట్టుకుంటాయని పేర్కొన్నారు. ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంలో యశ్ రెండు భిన్నమైన లుక్స్‌లో కనిపించనున్నారు. పీరియాడిక్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. కియారా అద్వానీ, నయనతార, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషీ, తారా సుతారియా తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

‘కరుప్పు–2’పై క్లారిటీ

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రధాన పాత్రలో దర్శకుడు ఆర్జే బాలాజీ తెరకెక్కించిన ‘కరుప్పు’ చిత్రం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. థియేటర్లలో విడుదలైన ఈ సినిమా సూర్యకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న బలమైన కమ్‌బ్యాక్ హిట్‌గా నిలిచింది. తెలుగులో ‘వీర భద్రుడు’ పేరుతో విడుదలైన ఈ చిత్రం మంచి వసూళ్లు కూడా రాబట్టింది. కాగా, ఈ చిత్రానికి సీక్వెల్‌గా ‘కరుప్పు – గాడ్ వర్సెస్ పాలిటిక్స్’ రూపొందనున్నట్లు గతంలోనే దర్శకుడు ప్రకటించారు. అయితే ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు ప్రారంభమవుతుంది అనే విషయంపై తాజాగా దర్శకుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. కోలీవుడ్ వర్గాల సమాచారం ప్రకారం, ‘కరుప్పు–2’ పనులు ఇప్పట్లో ప్రారంభమయ్యే అవకాశాలు కనిపించడం లేదని తెలుస్తోంది. ఈ చిత్ర కథ ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితుల ఆధారంగా ఉండాల్సి ఉంటుందని, అందుకే సరైన సమయం కోసం ఎదురుచూస్తున్నట్లు దర్శకుడు వెల్లడించినట్లు సమాచారం. ప్రస్తుతం కొత్త ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో పరిస్థితులు, పరిణామాలను పరిశీలించిన తర్వాతే కథను మరింత బలంగా రూపొందించే ఆలోచనలో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారని టాక్ వినిపిస్తోంది. కథకు మరింత బలం చేకూర్చే అంశాలు లభించిన తర్వాతే తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో ‘కరుప్పు–2’ సీక్వెల్ ఇప్పట్లో ప్రారంభమయ్యే అవకాశం లేదనే చర్చ సినీ వర్గాల్లో జోరుగా సాగుతోంది.

‘చౌహాన్’ టీజర్‌పై వివాదం!

బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్ ప్రధాన పాత్రలో దర్శకుడు నీరజ్ యాదవ్ తెరకెక్కిస్తున్న ‘చౌహాన్’ చిత్రం టీజర్ విడుదలైన కొద్ది రోజులకే వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమాపై క్షత్రియ పరిషత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ బహిరంగ లేఖను విడుదల చేసింది. ముఖ్యంగా టీజర్‌లో అజయ్ దేవ్‌గణ్ చెప్పిన ‘పఠానులకు చెప్పండి.. చౌహాన్ వస్తున్నాడు’ అనే సంభాషణ సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. కశ్మీర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో పెల్లెట్ గన్‌ల వినియోగం, మతపరమైన అంశాలకు సంబంధించిన సంభాషణలు సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని నెటిజన్లతో పాటు నటి స్వరా భాస్కర్ సహా పలువురు ప్రముఖులు కూడా విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా క్షత్రియ పరిషత్ విడుదల చేసిన సుదీర్ఘ బహిరంగ లేఖ సినిమా పరిశ్రమతో పాటు రాజకీయ వర్గాల్లో కూడా చర్చనీయాంశంగా మారింది. తమ ప్రకటనలో క్షత్రియ పరిషత్ ఈ చిత్రాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ప్రస్తుత పరిస్థితుల్లో స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాలు, ఓట్ల కోసం చౌహాన్ వంశం పేరు, రాజ్‌పుత్ సమాజ అస్తిత్వాన్ని ఉపయోగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించింది. రాజ్‌పుత్ చరిత్ర అనేది ఎన్నికల ప్రచారాల కోసం లేదా బాధ్యతారహిత మీడియా సంచలనాల కోసం వినియోగించే రాజకీయ సాధనం కాదని స్పష్టం చేసింది. వివాదాలు సృష్టించి లాభపడాలనే ఉద్దేశంతోనే చిత్ర నిర్మాతలు ఇలాంటి సున్నితమైన అంశాలను తెరపైకి తీసుకొస్తున్నారని మండిపడింది. అలాగే రాజ్‌పుత్ వారసత్వాన్ని వివాదాలకు వేదికగా మార్చవద్దని డిమాండ్ చేసింది. అయితే ఈ వివాదం, క్షత్రియ పరిషత్ లేఖపై ‘చౌహాన్’ చిత్ర బృందం లేదా హీరో అజయ్ దేవ్‌గణ్ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన ఇవ్వలేదు

‘నాగబంధం’లో నా పాత్ర స్పెషల్

నటి నభా నటేశ్ నటిస్తున్న తాజా చిత్రం ‘నాగబంధం’పై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరుగుతోంది. ఈ సినిమాలో తాను పోషించిన పాత్ర గురించి తాజాగా ఆమె పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ‘నాగబంధం’ తన కెరీర్‌లో ఎంతో అరుదైన చిత్రమని పేర్కొన్న నభా, ఇందులో ‘పార్వతి’ అనే వేద విద్యార్థిని పాత్రలో కనిపించనున్నట్లు తెలిపారు. కుటుంబం, ప్రేమ కోసం ఎంతదూరమైనా పోరాడే ఈ పాత్ర కథలో కీలకంగా ఉంటుందని, ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేసేలా కథ మొత్తం ఆ పాత్ర చుట్టూనే తిరుగుతుందని చెప్పారు. ఇలాంటి పాత్రలు పదేపదే రావని, దర్శకుడు అభిషేక్ నామా కథ చెప్పిన తీరు, ఆయన విజన్ తనను ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు. అందుకే ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావాలని వెంటనే నిర్ణయించుకున్నానని వెల్లడించారు. ప్రేక్షకుల మాదిరిగానే తాను కూడా ఈ సినిమాను థియేటర్లలో చూసేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని చెప్పారు. ప్రేక్షకులు చూసి ఆశ్చర్యపోయేలా, నటిగా తనకు గర్వంగా అనిపించే పాత్రనే ఈ చిత్రంలో పోషించినట్లు నభా పేర్కొన్నారు. ‘ఇస్మార్ట్ శంకర్’ చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నభా నటేశ్ ప్రస్తుతం వరుస అవకాశాలతో బిజీగా ఉన్నారు. విరాట్ కర్ణ కథానాయకుడిగా, అభిషేక్ నామా దర్శకత్వంలో రూపొందిన ‘నాగబంధం’ చిత్రం జూలై 3న ప్రేక్షకుల ముందుకు రానుంది. పార్వతి పాత్ర కోసం ప్రతిరోజూ రెండు గంటల పాటు ప్రత్యేకంగా సిద్ధమయ్యేదాన్నని, ప్రతి కాస్ట్యూమ్ విషయంలో కూడా ఎంతో జాగ్రత్త తీసుకున్నామని తెలిపారు. ‘నమోరే’ పాటతో పాటు మరో జానపద గీతంలో కూడా నటించానని, ఈ రెండు పాటలు విజువల్‌గా చాలా గ్రాండ్‌గా ఉంటాయని చెప్పారు. ముఖ్యంగా ఐదువేల మంది డ్యాన్సర్లతో తెరకెక్కించిన ‘నమోరే’ పాట తెరపై అద్భుతంగా కనిపిస్తుందని, ఆ పాట చిత్రీకరణలో పాల్గొనడం నటిగా తనకు కొత్త అనుభవమని వివరించారు. ఈ సినిమా కోసం దాదాపు పది భారీ సెట్లు నిర్మించారని, అనంత పద్మనాభస్వామి ఆలయ సెట్ నిజమైన ఆలయాన్ని తలపించేలా రూపొందించారని తెలిపారు. అక్కడ చిత్రీకరణ జరిగిన రోజుల్లో యూనిట్ మొత్తం కొన్ని నియమాలు పాటించిందని, పూర్తిగా శాకాహారమే తీసుకున్నామని, ప్రతిరోజూ పూజ అనంతరం మాత్రమే చిత్రీకరణ ప్రారంభమయ్యేదని చెప్పారు. ఈ సినిమా నిర్మాణ విలువలు, ప్రచార కార్యక్రమాలు నిర్మాతల అభిరుచికి నిదర్శనంగా నిలుస్తాయని నభా నటేశ్ అన్నారు.

సంక్రాంతి బరిలో మల్టీస్టారర్?



2027 సంక్రాంతి బాక్సాఫీస్ పోటీ మరింత ఆసక్తికరంగా మారనున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే పలువురు స్టార్ హీరోల చిత్రాలు పండగ బరిలో నిలవగా, తాజాగా మాస్ మహారాజా రవితేజ, శ్రీవిష్ణు కాంబినేషన్‌లో ఓ క్రేజీ మల్టీస్టారర్ చిత్రం కూడా రానున్నట్లు సినీ వర్గాల్లో బలమైన ప్రచారం జరుగుతోంది. ‘రాజ రాజ చోర’, ‘స్వాగ్’ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు హసిత్ గోలి ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నట్లు సమాచారం. అవుట్ అండ్ అవుట్ హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ సినిమాలో కామెడీ టైమింగ్‌కు పేరుగాంచిన రవితేజ, శ్రీవిష్ణు కలిసి నటించనున్నారనే వార్తలతో సినిమాపై ఇప్పటి నుంచే ఆసక్తి పెరుగుతోంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని ప్రముఖ నిర్మాత దిల్ రాజు తన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ–ప్రొడక్షన్ పనుల్లో ఉన్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే 2027 సంక్రాంతి రేసులో చిరంజీవి–బాబీ కాంబినేషన్ చిత్రం, అనిల్ రావిపూడి మల్టీస్టారర్‌తో పాటు ‘కింగ్ 100’ వంటి భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. ఇప్పుడు రవితేజ–శ్రీవిష్ణు మల్టీస్టారర్ కూడా జాబితాలో చేరనున్నట్లు వార్తలు రావడంతో వచ్చే సంక్రాంతి బాక్సాఫీస్ పోటీ మరింత రసవత్తరంగా మారనుంది.

Published and Editor Owned by Adula Thirupathi, and Printed by vattemula Rama krishna, RK Printers Mig 11, Block No 16, Ground Floor 4, Baghlingampally, Hyderabad 500044. Telangana State. and Published from 16-11-13/A, saleemnagar colony, Malakpet, Hyderabad, Telangana State. **Editor: Adula Thirupathi.** **RNI NO : TGTEL/25/A4244** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277